జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



## ఇకపై మారిన చంద్రబాబును చూస్తారు

- బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదు
- తరచూ వచ్చి కలవండి..బిజీగా ఉన్నా కలుస్తా
- కార్యకర్తలు, నేతల కృషివల్లే అధికారం సాధ్యమైంది
- ఐదేళ్లు వారి ఇబ్బందులు మనోవేదన కలిగించాయి
- ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా కలిసి పనిచేయాలి
- ఈ నెల 12న ప్రమాణస్వీకారం చేస్తున్నా...
- ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేయాలి
- ఎంపీలతో భేటీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**అమరావతి:** ఉండవల్లిలోని నివాసంలో ఎంపీలతో భేటీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై మీరు మారిన చంద్రబాబును చూస్తారు. బ్యూరోక్రాట్స్ పాలన ఎంతమాత్రం ఉండదు. చంద్రబాబు మారరు అనే అపవాదు నాపై ఉంది. ఇకపై అలా ఉండదు.. మీరే ప్రత్యక్షంగా చూస్తారు. ఎంపీలందరూ తరచూ వచ్చి కలవండి. నేను బిజీగా ఉన్నా కూడా మాట్లాడతాను. నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారు. మిగతా.. 2లో



# కొత్త సర్కారులో.. కొలువు తీరేదెవరు?

- 12న బాబు ఒక్కరేనా? మరికొందరు ప్రమాణస్వీకారం చేస్తారా?
- సీనియర్ల సంఖ్యతో సమీకరణపై కసరత్తు
- ఈసారి కాపు,మాదిగ, బీసీలకు అధిక ప్రాధాన్యం
- మహిళలకు పెద్దపీట?
- బీజేపీ కోటాలో సుజనా, సత్యకుమార్?
- కొడాలి నానిపై గెలిచిన రాముకు చాన్స్?
- ఉప ముఖ్యమంత్రులు ఉంటారా? లేదా?
- క్యాబినెట్‌కు జనసేనకు దూరం?

(మార్తి సుబ్రహ్మణ్యం)

ఎన్నికల్లో విజయదుందుభి మ్రోగించి సీట్ల సునామీ సృష్టించిన తెలుగుదేశం గద్దెనెక్కేందుకు ముహూర్తం ఖరారయింది. ఈనెల 12న అమరావతిలో ప్రజల సాక్షిగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు రెండోసారి, ఆంధ్రప్రదేశ్ మూడవ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. అయితే ఈసారి సీనియర్లంతా విజయం సాధించడంతో మంత్రి పదవులపై ఆశలు, అంచనాలు భారీగా కనిపిస్తున్నాయి. కులాలు, మతాలు, ప్రాంతాల సమీకరణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే చంద్రబాబు నాయుడు కొలువులో, ఎంతమంది చేరతారన్న అంశంపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. జనసేన క్యాబినెట్‌లో చేరకూడదన్న నిర్ణయం తీసుకుందన్న ప్రచారం జరుగుతుందన్న ప్రచారం నేపథ్యంలో.. బాబుపై ఒత్తిడి తగ్గనుంది.

పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు జగన్ సర్కారు వేధింపులకు గురై జైలుకు వెళ్లొచ్చిన అచ్చెన్నాయుడు సహా అయ్యన్నపాత్రుడు, నారాయణ, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర, వారితో పాటు జగన్ సర్కారుపై పోరాడిన ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి, రామానాయుడు, జగన్‌పై ప్రజావ్యతిరేకతకు బీజం వేసిన రఘురామకృష్ణంరాజుకు స్థానం దక్కవచ్చని భావిస్తున్నారు. మిగతా.. 2లో



అపద్ధర్మ ప్రధాని నరేంద్ర మోడీని మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దంపతులు, కుమారుడు అకీరా నందన్

## మోదీకి అకీరాను పరిచయం చేసిన పవన్

న్యూఢిల్లీ, మహానాడు:

ప్రధానమంత్రి నరేంద్రమోదీని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కుటుంబ సమేతంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా పవన్ తన తనయుడు అకీరా నందన్‌ను మోదీకి పరిచయం చేశారు. అకీరా భవిష్యత్తు గురించి మోదీ సలహాలు, సూచనలు చేసినట్లు సమాచారం.

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 164 సీట్లతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. జనసేన పోటీ చేసిన 21 స్థానాల్లోనూ పోటీ చేసి గెలిచింది. పవన్ విజయంపై మెగా ఫ్యామిలీ మిగతా.. 2లో



## జవహర్‌రెడ్డి, రావత్, సత్యనారాయణపై ఫిర్యాదు

- బిల్లుల చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారు
- ఏసీబీ, విజిలెన్స్‌కు బిల్డర్స్ అసోసియేషన్ ఫిర్యాదు

విజయవాడ:

సెలవుపై వెళ్లిన సీఎస్ జవహర్‌రెడ్డిపై విజిలెన్స్–ఏసీబీ విచారణ తప్పేలా లేదు. బిల్లుల చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడ్డారంటూ ఏపీ బిల్డర్స్ అసోసియేషన్, ఏసీబీ–విజిలెన్స్‌కు ఫిర్యాదు చేశారు. రావత్,



## జగన్‌కు అమరావతి రైతుల ర్యాగింగ్

- జగన్‌కు అమరావతి రైతుల 'గాంధీగిరి'
- మామిడిపళ్లు, స్వీట్లు ఇచ్చి ర్యాంగింగ్ చేసిన అమరావతి రైతులు
- జగన్ ఇంటికి తరలివెళ్లిన అమరావతి మహిళలు
- నిన్న ఎస్పీ జాషువాకు పూలు ఇచ్చి గాంధీగిరి ప్రకటించిన పట్టాభి
- జగన్ ఇంటికి పండ్లు తీసుకువెళ్లి ర్యాంగింగ్ చేసిన అమరావతి మహిళలు
- ఏపీలో పెరుగుతున్న 'గాంధీగిరి'

2లో..

## ఓడినా వీడని జగన్ అహంకారం!

- సీనియర్లను నిలబెట్టిన జగన్
- సమీక్షలో జగన్ నియంతృత్వం
- భేటీ ముగిసేంతవరకూ నిలబడే ఉన్న బీసీ, ఎస్సీ నేతలు
- సీనియర్లకు మరోసారి అవమానం

3 లో



## చీఫ్ సెక్రటరీగా విజయానంద్?

విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ మిగతా.. 2లో

## తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ

- రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఏర్పడింది
- అందుకే మాకు ఆదరణ... ఓటింగ్ పెరిగింది
- వచ్చే ఎన్నికల నాటికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం
- హామీలు అమలుచేయని కాంగ్రెస్ మోసాలను ఎండగడతాం
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**ఢిల్లీ:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గురువారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బీజేపీ మిగతా.. 2లో




## రఘురామిరెడ్డికి బాబు నో ఎంట్రీ

- బాబును కలిసేందుకు రఘురామిరెడ్డి యత్నం
- అనుమతించని సెక్యూరిటీ
- అవమానభారంతో వెళ్లిన కొల్లి
- పీఎస్సార్, సంజయ్‌కూ అదే అవమానం
- బాబు నో అపాయింట్‌మెంట్
- నేతల అభీష్టం నెరవేరుస్తున్న బాబు

(అన్వేష్)

**విజయవాడ:** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 'జగన్ దళపతి'గా ముద్ర పడిన ఐపిఎస్ అధికారి కొల్లి రఘురామిరెడ్డికి టీడీపీ ప్రభుత్వం అప్పుడే చుక్కలు చూపించడం ప్రారంభించింది. సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబును కలిసేందుకు కొల్లి, ఆయన నివాసానికి వెళ్లారు. ఆయన వచ్చిన మిగతా.. 2లో




ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం గజేందర్ సింగ్ షెకావత్‌ను కలిసి అభినందించారు.



అవినాష్ రెడ్డి ఎలా గెలిచాడబ్బా?!

4లో



దటీజ్.. బాబు!

5లో



వైసీపీ అకృత్యాలకు చెంపపెట్టు ఎన్నికల ఫలితాలు

8లో

జనం గుండె చప్పుడు

# మహానాడు

2

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024





# జగన్‌కు అమరావతి రైతుల ర్యాగింగ్

(మార్తి సుబ్రహ్మణ్యం)

ప్రత్యర్థిని నేరుగా వారి పద్ధతిలోనే ఢీ కొట్టడం ఒక యుద్ధం. విమర్శలు-ప్రతి విమర్శలు, ఆరోపణలు-ప్రత్యారోపణలు చేసుకోవడం ఒక పద్ధతి. కానీ తమను ఐదేళ్లు ఏడిపించి, కడుపులో బూటుకాళ్లతో తన్ని, జుట్టుపట్టుకుని ఈడ్చుకెళ్లిన నియంతకు.. స్వయంగా పండ్లు, స్వీట్లు ఇచ్చి ర్యాగింగ్ చేయడం నయా స్టైల్ గాంధీగిరి. అమరావతి మహిళలు ఇప్పుడు అలాంటి గాంధీగిరి ర్యాగింగునే ఎంచుకున్నారు.

అసలే 11 సీట్లకు పరిమితమయి, ఇంట్లో విషాదపరిస్థితిలో ఉన్న మాజీ సీఎం జగన్‌ను ర్యాగింగ్ చేసేందుకు అమరావతి మహిళలు 'కట్టలుతెంచుకున్న ఆనందంతో' మాజీ సీఎం జగన్ ఉండే తాడేపల్లి ప్యాలెస్‌కు, స్వీట్లు-పండ్లతో వెళ్లి గాంధీగిరి చేయడం ఆసక్తికలిగించింది. నిన్ననే ఐపిఎస్ అధికారి జాషువా ఇంటికి వెళ్లి బొకే ఇచ్చి గాంధీగిరి చేసిన టీడీపీ సీనియర్ నేత పట్టాభిని అమరావతి రైతులు ఆదర్శంగా తీసుకున్నట్లుంది.

తమకు మేలుచేసిన జగనన్నకు కృతజ్ఞతలు చెబుదామనే ఉద్దేశంతోనే, అంతదూరం నుంచి మామిడిపండ్లు, స్వీట్లు తీసుకువచ్చామని మహిళలు జగన్ సెక్యూరిటీకి చెప్పారు. అయితే జగన్ అపాయింట్‌మెంట్ లేనందున, లోపలికి పంపించడం సాధ్యం కాదని చెప్పడంతో మహిళలు మండిపడ్డారు. 'మూడు రాజధానుల పేరుతో మమ్మల్ని నాశనం చేశారు. మాకు కౌలు ఇవ్వకుండా మోసం చేశారు. మా జీవితాలను నాశనం చేసి, అమరావతిని అనాధను చేశారు. అయినా సరే మేం జగన్ ఓడిపోయి మాకు మంచిచేసినందుకు కృతజ్ఞతలు చెప్పడానికి వచ్చాం. వచ్చేముందు ఖాళీ చేతులతో రాకూడదని, పండ్లు-స్వీట్లు తీసుకువచ్చినా ఎందుకు పంపించర'ని సెక్యూరిటీతో వాగ్వాదానికి దిగారు.

ఇంట్లో వంట చేసుకునే తమకు, జండాలు పట్టి ఉద్యమాలు చేసే స్థాయికి తీసుకువచ్చినందుకు జగన్‌కు కృతజ్ఞత చెప్పడం తప్పా? మాకు ఉద్యమస్ఫూర్తి ఆయనే. పోనీ ఈ పండ్లు మీరు తీసుకుని జగన్‌కు పంపించండి అని కోరారు. దానికి సైతం వారు నిరాకరింతో కాసేపు జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి, అక్కడి నుంచి వెళ్లిపోయారు. అమరావతి రైతుల శాపమే జగన్‌కు తగిలిందని, ఇప్పుడున్న 11 మందితోనే 'ఆడదాం ఆంధ్ర' ఆడుకోండని జగన్ ఇంటిని వేలితో చూపిస్తూ, వెటకారంగా మాట్లాడారు.

నిజానికి ఈ పరిణామం జగన్ సైతం ఊహించనిదే. ఐదేళ్ల పాటు తాడేపల్లి ప్యాలెస్ వైపు నిరసనకారులను రానీయకుండా.. అసెంబ్లీకి వచ్చి వెళ్లే సమయంలో వారిని చూడకుండా పరదాలు-పోలీసులను అడ్డుపెట్టుకున్న జగన్.. అదే అమరావతి జనం తన ఇంటిమీదకు మిడతల దండులా వచ్చి గాంధీగిరి చేసి, పండ్లు-స్వీట్లు ఇచ్చి తననే ర్యాగింగ్ చేస్తారని బహుశా ఊహించి ఉండరు. జనం తిరుగుబాటు ఈ తరహాలో కూడా ఉంటుందా అని అటు సెక్యూరిటీ కూడా నివ్వెరపోయింది.

# కొత్త సర్కారులో.. కొలువు తీరేదెవరు?

(మొదటిపేజీ తరువాయి..)

రాజధాని గుంటూరు-కృష్ణా జిల్లాల నుంచి మంత్రి పదవులు ఆశిస్తున్న వారి సంఖ్య బాగానే కనిపిస్తోంది. గద్దెరామ్మోహన్‌రావు, శ్రీరాం తాతయ్య, కన్నా లక్ష్మీనారాయణ, నక్కా ఆనందబాబు, తెనాలి శ్రావణ్‌కుమార్‌బీ పశ్చిమ గోదావరి జిల్లా నుంచి పితాని సత్యనారాయణ, రఘురామకృష్ణంరాజుబీ తూర్పు గోదావరి జిల్లా నుంచి నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూబీ విశాఖ జిల్లాలో గంటా శ్రీనివాసరావు, వంగలపూడి అనితబీ విజయనగరం జిల్లా నుంచి కళావెంకట్రావు, బేబీ నాయన, సంధ్యారాణిబీ శ్రీకాకుళం జిల్లా నుంచి కొండ్రు మురళి, బెందాళం అశోక్ పేర్లు వినిపిస్తున్నాయి.

ప్రకాశం జిల్లా నుంచి డోలా వీరాంజనేయస్వామిబీ నెల్లూరు జిల్లా నుంచి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డిబీ అనంతపురం జిల్లా నుంచి కాలువ శ్రీనివాసులు, పయ్యావుల కేశవ్, పరిటాల సునీతబీ కర్నూలు జిల్లా నుంచి కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, ఎన్ఎండి ఫరూఖ్ పేర్లు వినిపిస్తున్నాయి. కడప నుంచి పుట్టా సుధాకర్‌యాదవ్, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, చిత్తూరు జిల్లా నుంచి అమర్‌నాథ్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కాగా చంద్రబాబునాయుడు కుటుంబాన్ని, టీడీపీని లక్ష్యంగా చేసుకుని నోరుపారేసుకున్న కొడాలి నానిని ఓడించిన యువనేత వెనిగండ్ల రాముకు.. తొలిసారి మంత్రివర్గంలో అవకాశం ఇవ్వడం ద్వారా, కార్యకర్తలను సంతోషపెట్టవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

వైసీపీ భూస్థాపితమైన నేపథ్యంలో.. భవిష్యత్తు రాజకీయాన్ని దృష్టిలో ఉంచుకుని రెడ్డి సామాజికవర్గానికి, ఈసారి పెద్దపీట వేసే అవకాశం లేకపోలేదంటున్నారు. ఈ ఎన్నికల్లో పార్టీకి జైకొట్టిన కాపు- మాదిగ-బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వవచ్చంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమిని దృష్టిలో ఉంచుకుని, కమ్మ వర్గానికి ప్రాధాన్యం తగ్గించే అవకాశాలు లేకపోలేదు. ఆ వర్గానికి ఈసారి పార్టీలో ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా, వారిని సంతృప్తిపరచవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

అనంతపురంజిల్లాలో గెలిచిన వారిలో ఎక్కువమంది కమ్మ వర్గానికి చెందిన వారే ఉండటంతో, మంత్రి పదవి ఎవరికి దక్కుతుందో చూడాలి. అక్కడి నుంచి కాలువ శ్రీనివాసులుకు మాత్రం మంత్రి పదవి దక్కటం ఖాయమంటున్నారు.

ఇక బీజేపీ నుంచి కేంద్రమాజీ మంత్రి- విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి, బీజేపీ జాతీయ కార్యదర్శి- ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్‌యాదవ్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కవచ్చంటున్నారు. ఇద్దరూ జాతీయ స్థాయిలో ప్రముఖులు కావడంతో, వారికి మంత్రివర్గంలో అవకాశం దక్కుతుందం టున్నారు. తాజా మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి పదవులు ఉంటాయా? లేవా? అన్నదానిపై స్పష్టత రాలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

సమీప బంధువులైన నారాయణ-గంటా శ్రీనిసరావులో ఎవరికి మంత్రి పదవి దక్కుతుందో చూడాలి. గత ఐదేళ్ల నుంచి నారాయణ సేవలు దృష్టిలో ఉంచుకుంటే, ఆయనకే ఎక్కువ అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. మూడేళ్ల క్రితం గంటా వైసీపీలో చేరతారని ప్రచారం జరిగింది. ఆయన అసెంబ్లీ సమావేశాలకు సైతం హాజరుకాకపోవడం, పార్టీ ఆఫీసు నుంచి వచ్చే ఫోన్లకు సైతం స్పందించలేదన్న విమర్శలొచ్చాయి.

ఇక పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఎవరికి పదవులు దక్కుతాయన్న అంశం ఆసక్తికరంగా మారింది. గతంలో మంత్రిగా పనిచేసిన బీసీ నేత పితాని సత్యనారాయణ, గత ఐదేళ్లలో జగన్ సర్కారుపై పోరాడిన కాపు నేత రామానాయుడు, జగన్‌ను జాతీయ స్థాయిలో అప్రతిష్ఠపాలు చేసి, ఒంటరిగా పోరాడిన క్షత్రియ నేత రఘురామకృష్ణంరాజు ఒకే జిల్లా, ఒకే పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు కావడ ం విశేషం. . గోదావరి జిల్లాల్లో ఈ మూడు కులాలు కీలకమైనవే. మరి చ ంద్రబాబునాయుడు ఎవరి వైపు మొగ్గుతారో చూడాలి.

కాగా ఈసారి మహిళలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. హోంమంత్రి మహిళకే ఇవ్వవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికల్లో మాదిగలు గంపగుత్తగా టీడీపీ పక్షాన మొగ్గిన నేపథ్యంలో, మంత్రివర్గంలో మాదిగలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. వైశ్య వర్గం నుంచి శ్రీరాం తాతయ్యకు ప్రాధాన్యం ఇవ్వవచ్చంటున్నారు.

### స్పీకర్ ఎవరు?

కీలకమైన స్పీకర్ పదవి ఎవరికి ఇస్తారన్న ఆసక్తి పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. సీనియర్ నేత ఎన్ఎండి ఫరూఖ్ (మైనారిటీ), గోర ంట్ల బుచ్చయ్యచౌదరి( కమ్మ), సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి (రెడ్డి), కన్నా లక్ష్మీనారాయణ (కాపు), కళా వెంకట్రావు (తూర్పు కాపు), రఘురామకృష్ణంరాజు (క్షత్రియ) పేర్లు చర్చకు వస్తున్నాయి.

# ఇకపై మారిన చంద్రబాబును చూస్తారు

(మొదటిపేజీ తరువాయి..)

కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకపై ప్రతి అంశాన్ని నేను వింటాను.. నేనే చూస్తానని భరోసా ఇచ్చారు. ఇకపై రాజకీయ పరిపాలన ఉంటుందని, ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా ఎవరి పరిధిలో వారు కలిసి పనిచేయాలని సూచించారు. ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు పడిన ఇబ్బం దులు నాకు చాలా మనోవేదన కలిగించాయని, నేతలు, కార్యకర్తల కష్టం, త్యాగం, కృషి వల్లే ఇవాళ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని కోరారు. ఈనెల 12న తన ప్రమాణ స్వీకారం ఉంటుందని తెలిపారు.

# మోదీకి అకీరాను పరిచయం చేసిన పవన్

(మొదటిపేజీ తరువాయి..)

ఎంతో సంతోషంగా ఉంది. మెగా ఫ్యామిలీలో పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక స్థానం ఉంది.

అయితే పవన్ కళ్యాణ్ విజయంపై అకీరా ఓ వీడియోను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ వీడియోను అకీరా తల్లి రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. వీడియోపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. నిన్న (బుధవారం) సాయంత్రం ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఎన్డీయే మిత్రపక్షాల సమావేశం జరిగిన విషయం తెలిసిందే.

మోదీ నివాసంలో జరిగిన ఎన్డీఏ సమావేశానికి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. మోదీని ముచ్చటగా మూడోసారి ఎన్డీయే సారథిగా భాగస్వామ్య పక్షాల నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ నెల 8వ తేదీ లేదా 9న మోదీ, కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా పవన్ కళ్యాణ్ తన తనయుడు అకీరా నందన్‌ను త్వరలోనే సినీరంగంలో అరంగ్రేటం చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# రఘురామిరెడ్డికి బాబు నో ఎంట్రీ

(మొదటిపేజీ తరువాయి..)

సమాచారాన్ని చంద్రబాబుకు పంపించగా, ఆయనను కలిసేందుకు ఇష్ట పడటం లేదన్న సమాధానం వచ్చింది. దానితో సెక్యూరిటీ కొల్లిని లోపలికి వెళ్లేం దుకు అనుమతించలేదు. మీకు అపాయింట్ మెంట్ లేదని నిర్మొహమాటంగా చెప్పడంతో, కొల్లి అవమాన భారంతో వెళ్లిపోయారట.

జగన్ సర్కారు హయాంలో ఒక్కసారే ఎన్నో పోస్టులు అనుభవించి, నంద్యాలలో చంద్ర బాబును దగ్గరుండి అరెస్టు చేయించిన రఘురామిరెడ్డిపై, టీడీపీ శ్రేణులు పీకల్లోతు కోపంతో ఉన్నారు. టీడీపీ నేతల ఫోన్లను కూడా ఆయనే ట్యాపింగ్ చేయించారని పార్టీ నేతలే ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన సంగతి తేల్చాలన్న పట్టు దలతో ఉన్నాయి.

ఇక బాబును కలిసేందుకు వచ్చిన ఇంట లిజన్స్ మాజీ చీఫ్ పీఎస్సార్ ఆంజనేయ లును కూడా కలిసేందుకు బాబు ఇష్టపడ లేదు. ఆయన కూడా సీఎం అపాయింట్ మెంట్ లేక నిరాశగా వెనుదిరిగారు. జెసి బ్రదర్స్‌పై వేధింపుల పర్వంతోపాటు, ఎన్ని కల సమయంలో వైసీపీ కోసం పనిచేయాలని రాజేంద్రనాథ్‌రెడ్డితో కలసి ఎస్పీలపై ఒత్తిడి చేశారన్న ఆరోపణలు వచ్చాయి. ఇక టీడీపీ నేతలపై కేసులు పెట్టిన సీఐడీ చీఫ్ సంజయ్ సైతం బాబు అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నించి భంగపడ్డారట. వీరిని రానీయవద్దని సెక్యూరిటీ అధికారులకు చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలుస్తోంది. తాజా పరిణామాలు పరిశీలిస్తే.. పార్టీ నేతలను వేధించిన వారిని విడిచిపెట్టవద్దన్న క్యాడర్ అభీష్టం మేరకే చంద్రబాబు వ్యవహరిస్తున్నట్లు తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# చీఫ్ సెక్రటరీగా విజయానంద్?

(మొదటిపేజీ తరువాయి..)

నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా విజయానంద్ నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె.విజయానంద్ గత ప్రభుత్వంలో ప్రధాన కార్యదర్శి పదవిని కొన్ని రోజులు పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించారు.

బీసీ (యాదవ) సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్ గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పనిచేశారు.

రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటి మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

# తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ

(మొదటిపేజీ తరువాయి..)

గతంలో కంటే గణనీయమైన సీట్లు, ఓట్ల శాతం సంపాదించాం. సంయుక్త ఆంధ్రప్రదేశ్‌లో గత పదేళ్ల తెలంగాణలోనూ స్వతంత్రంగా పోటీచేసి ఇన్ని సీట్లు ఏనాడూ పొందలేదని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 8 ఎమ్మెల్యే స్థానాలు గెలిచాం. ఈ పార్లమెంటు ఎన్నికల్లో 8 ఎంపీ స్థానాలు గెలిచాం. మోదీ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణకు ఇది నిదర్శనమన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు 14 శాతం ఓట్లతో 8 చోట్ల గెలిపించుకున్న తెలంగాణ ప్రజలు..సరిగ్గా 6 నెలల తర్వాత జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో 35 శాతం ఓట్లతో 8 పార్లమెంటు సీట్లను అందించారు. తెలంగాణలో బీజేపీ సరైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోంది. ప్రజల ఓటింగే ఇందుకు నిదర్శనమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ల శాతం 39 కాగా.. ఇప్పుడది 40 శాతం చేరింది. ఆరు నెలల తమ పాలకు రెఫరెండంగా ప్రకటించుకున్న కాంగ్రెస్ కేవలం ఒక శాతం ఓటును మాత్రమే అదనంగా పొందిందని తెలిపారు. అదే సమయంలో మా ఓటు శాతం రెండున్నర రెట్లు పెరిగింది. 2014 ఎన్నికల్లో 8.5 శాతంతో 20,40,360 ఓట్లు సాధించాం. 2019 ఎన్నికల్లో 19.65 శాతంతో 36,26,173 ఓట్లు సాధించాం. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 35.08 శాతంతో 76,47,424 ఓట్లు సాధించాం. ఐదేళ్లలో బీజేపీకి 40 లక్షల ఓట్లు పెరిగాయని వివరించారు. కొత్తగా 14 లక్షల కుటుంబాలకు పైగా బీజేపీకి అండగా నిలిచాయని తెలిపారు.

### బీఆర్ఎస్ ఉనికిని కోల్పోయింది...

బీఆర్ఎస్‌కు 14 చోట్ల 3వ స్థానానికే పరిమితమైంది. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. ఖమ్మం, మహబూబాబాద్ తప్ప మిగిలిన చోట్ల మూడో, నాలుగో స్థానానికి పడిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ స్థానాలు గెలిచిన చోట్ల కూడా ఈసారి ఓట్లు తగ్గాయి. ఆయా స్థానాల్లో బీజేపీ పుంజుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన మహబూబ్‌నగర్‌లో మా అభ్యర్థి డీకే అరుణ గెలిచారు. గతంలో రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరిలో ఈటెల దాదాపు 3.5 లక్షల మెజారిటీతో గెలిచారు. కేసీఆర్ సొంత జిల్లాలోనూ మా అభ్యర్థి రఘునందన్‌రావు గెలిచారు. గజ్వేల్, సిద్దిపేట, బీఆర్ఎస్ కంచు కోట మెదక్‌లో వందల కోట్లు ఖర్చుపెట్టినా బీజేపీ గెలిచింది. రిజర్వేషన్లపై విషప్రచారం చేసినా ప్రజలు మా వెంటే ఉన్నారు. రానున్న రోజుల్లో ప్రత్యామ్నా య శక్తిగా నిలుస్తామని స్పష్టం చేశారు. తెలంగాణలో బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదుగుతోందన్నారు. పార్లమెంటు 8 సీట్ల పరిధిలోని 47 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్పష్టమైన ఆధిక్యాన్ని కనబరిచినట్లు తెలిపారు. ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకుని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పడేందుకు అవసరమైన కృషిచేస్తామని తెలిపారు.

### రాష్ట్రంలో రాజకీయ శూన్యత

తెలంగాణలో బీఆర్ఎస్ బలహీనపడటం, ఆర్నెళ్లలో కాంగ్రెస్‌పై తీవ్రమైన వ్యతిరే కత వస్తున్న పరిస్థితుల్లో రాష్ట్రంలో రాజకీయ శూన్యత నెలకొంది. ఈ పరిస్థి తు ల్లో ప్రజలు బీజేపీని ప్రత్యామ్నాయంగా ఉండాలని అండగా నిలిచారు. రాష్ట్రంలో పరిస్థితులు మారతాయని, సోనియమ్మ, ఇందిరమ్మ పాలన తెస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ ఇచ్చిన హామీలను అమలు చేయ డంలో విఫలమయ్యారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నుంచే దేశవ్యాప్తంగా ఎన్నికలకు అవసరమైన డబ్బులను వసూలు చేశారన్నారు. కాం గ్రెస్ పార్టీ మోసాలను ఎండగడతాం.

ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముం దుకెళతామని వివరించారు. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ చంద్రబాబు నాయుడు, పురంధేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో.. ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో రామమందిరం రాజకీయ పరమైన అంశం కాదని, దేశ వ్యాప్తంగా చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఆధారంగానే మేం ఎన్నికలకు వెళ్లామని వివరించారు.

# జవహర్‌రెడ్డి, రావత్, సత్యనారాయణపై ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి..)

సత్యనారాయణపైనా వారు ఫిర్యాదు చేశారు. దీనితో వారిపై విచారణకు రంగం సిద్ధమవుతోంది. ఈనెలతో జవహర్‌రెడ్డి రిటైర్ అవుతున్నప్పటికీ, ఆయన విచారణ నుంచి తప్పించుకోలేరని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.

**అమరావతి:** సీఎస్ జవహర్ రెడ్డి, ఆర్థిక శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ రావత్, ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణపై బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా.. ఏసీబీ , విజిలెన్స్ డీజీలకు ఫిర్యాదు చేసింది. బిల్లులు చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఫిర్యాదు చేశారు.

బిల్లుల చెల్లింపులో ఫిఫో పద్ధతిని పాటించకుండా తమకు ఇష్టం వచ్చిన వారికి చెల్లించారని అసోసియేషన్ ఆరోపించింది. 2019 నుంచి 2024వరకు చెల్లింపులపై దర్యాప్తు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఆర్అండ్‌బీ కేంద్రం నుంచి వచ్చిన ఇతర గ్రాంట్లలో కూడా ఇలాంటి అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించింది. దీనిపై దర్యాప్తు జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అసోసియేషన్ కోరింది.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 06, జూన్ 2024



# జీవీకి మహానాడు ఎండీ బోడేపూడి అభినందనలు





**గుంటూరు,మహానాడు:**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులును గురువారం మహానాడు ఎండీ బోడేపూడి వెంకట సుబ్బా రావు గుంటూరులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినంద నలు తెలియజేశారు. ఈ సందర్భంగా బోడేపూడి సుబ్బారావు మాట్లాడుతూ చంద్రబాబు మంత్రి వర్గంలో జి.వి.ఆంజనేయులుకు స్థానం కల్పించాలని కోరు కుంటున్నాను. సీనియర్ నేతకు మంత్రి పదవి..వినుకొండ ప్రజల చిరకాల కోరిక, ఆకాంక్ష.. వినుకొండను మరింత అభివృద్ధి చేసేందుకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరారు. అనంతరం ఆంజనేయులుతో పాటు ప్రముఖ విద్యావేత్త లావు రత్తయ్యను కూడా మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

# రూ. 30కోట్ల పందెం సొమ్ముతో మధ్యవర్తి మాయం

- బెట్టింగ్ రాయుళ్లులో కలవరం!

**భీమవరం, మహానాడు:**
భీమవరంలో పందెం రాయుళ్ళు గగ్గోలు పెడుతున్నారు. పందాలుకు మధ్యవర్తిగా ఉన్న వ్యక్తి పరారవడంతో ఏం చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

భీమవరం పరిసర ప్రాంతాలలో కోట్లాది రూపాయలు పందాలు జరిగాయి. పందెం రాయుళ్లు ముందుగా పందాలు కాసేటప్పుడు ఓ మధ్యవర్తి సమక్షంలో పందేలు కాస్తారు. పందేలు కోసే ఇద్దరు వ్యక్తులు సంఘటన డబ్బులను మధ్యవర్తి సమక్షంలో ఉంచుతారు. పందెం గెలిచిన తర్వాత మధ్యవర్తి తన కమిషన్ తీసుకుని మిగిలిన పందెం డబ్బులు గెలిచిన వ్యక్తికి ఇవ్వడం జరుగుతుంది.

ఆ క్రమంలోనే భీమవరం సమీపంలో రాయలం గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద ఇరు పార్టీల పందం రాయుళ్ళఉ పెద్ద మనిషిగా ఉంచారు. తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణ జిల్లాలకు చెందిన పందెం రాయుళ్ళు బెట్టింగ్ కోసం తెచ్చిన డబ్బును సదరు మధ్యవర్తి దగ్గర ఉంచి గెలిచిన తర్వాత 5 పర్సెంట్ కమిషన్ తీసుకుని పందెంలో నెగ్గిన వ్యక్తికి మిగతా డబ్బులు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకున్నారు.

ఇలా మొత్తం సుమారు 30 కోట్ల రూపాయలపైనే ఆ మధ్యవర్తి వద్ద పందాలు జరిగాయి. ఎన్నికల అనంతరం పందాలు గెలిచిన వ్యక్తులు సంతోషంగా తమకు డబ్బు వస్తుందని ఆశించారు. ఎంతో ఆశగా పందెంలో గెలిచిన డబ్బు కోసం మధ్యవర్తి వద్దకు వెళ్లగా, అతని జాడ ఎవరికీ చిక్కలేదు. దాంతో అతను ఎక్కడికి వెళ్ళాడా అని ఆరా తీశారు. కానీ అతను ఫోన్లు సైతం స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయామని గ్రహించారు.



మధ్యవర్తి బంధువులు కుటుంబ సభ్యులు సైతం అతని గురించి సమాచారం తెలియదు అన్నట్లుగా వ్యవహరించడంతో ఏం చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో పందెం రాయుళ్లు గగ్గోలు పెడుతున్నారు.

ఒకవేళ పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేయాలన్న పందెం కాయడం చట్ట వ్యతిరేకం. అందుకే ఫిర్యాదు చేస్తే తమపైనే కేసులు నమోదు చేస్తారేమో అని భయపడుతున్నారు. పందాలు కాసిన వారంతా ఒక గ్రూపుగా ఏర్పడి ఆ మధ్యవర్తి కోసం వెతుకులాట మొదలుపెట్టారట.

# అద్భుతమైన విజయాన్ని అందించిన ఓటర్లకు ధన్యవాదాలు

- రికార్డు స్థాయి మెజార్టీలు సాధించేందుకు కృషిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, మహానాడు:**
ఈ దేశంలో స్వతంత్రాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజా స్వామ్యాన్ని కాపాడాలంటే కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపునకు స్పందించి దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి అద్భుతమైన విజయాన్ని అందించినందుకు దేశ, రాష్ట్ర ఓటర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ధన్యవాదాలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి అభ్యర్థులు రాష్ట్రంలో, దేశంలో రికార్డు స్థాయి మెజార్టీలు సాధించేందుకు కృషిచేసిన కాంగ్రెస్ నాయకులు, పార్టీ శ్రేణులకు ఆయన అభినందనలు తెలిపారు.



# ఓడినా వీడని జగన్ అహంకారం!

- సీనియర్లను నిలబెట్టిన జగన్
- సమీక్షలో జగన్ నియంతృత్వం
- భేటీ ముగిసేంతవరకూ నిలబడే ఉన్న బీసీ, ఎస్సీ నేతలు
- సీనియర్లకు మరోసారి అవమానం

(మార్తి సుబ్రహ్మణ్యం)

అహంకారం.. నియంతృత్వం.. పైశాచిక ఆనందానికి నిలువెత్తు నిదర్శనమైన వైసీపీ అధినేత జగన్‌కు, అధికారం పోయినా అహంకారం ఇంకా తగ్గినట్లు లేదు. ఓటమి తర్వాత తన 10 మంది ఎమ్మెల్యేలతో తాడేపల్లిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దానికి ఎమ్మెల్యేలతోపాటు, మాజీ మంత్రులు-సీనియర్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.

అంతవరకూ బాగానే ఉంది. కానీ జగన్ నిర్వహించిన సమావేశానికి హాజరైన సీనియర్లు, ఆయనకంటే వయసులో పెద్దవారికి సైతం జగన్ కనీస మర్యాద ఇవ్వలేదు. ముందున్న కుర్చీల్లో కొంతమంది కూర్చుంటే.. సీనియర్లంతా సమావేశం ముగిసే వరకూ నిలబడే ఉన్న దృశ్యాలు సోషల్‌మీడియాలో దర్శనమిస్తున్నాయి. వారిలో ఎక్కువమంది ఎస్సీ-బీసీలే ఉండటం ప్రస్తావనార్హం.

కనీసం వారికి కుర్చీ కూడా ఏర్పాటు చేయకుండా, నిలబెట్టే మాట్లాడటం చూస్తే.. జగన్ తాను ఇంకా సీఎం అనే అహంకారపు భ్రమల్లో మునిగినట్లు కనిపిస్తోందన్న వ్యాఖ్యలు



సోషల్‌మీడియాలో వెల్లువెత్తుతున్నాయి.

చింతచచ్చినా ఇంకా జగన్‌కు పులుపు చావలేదని అర్ధమవుతోంది. జగన్‌లో ఇంకా అహంకారం తగ్గలేదు. ఈ బలుపుతోనే ఓడిపోయాడు... పెద్దలను గౌరవించడం కూడా తెలియని కుసంస్కారి పార్టీలో కొనసాగగం వారికే సిగ్గుచేటు.. అసలు అలాంటి నియంత ముందు చేతులు కట్టుకుని నిలబడేందుకు సిగ్గుండాలి. ముందు ఎదుటివారికి గౌరవిం చడం నేర్చుకో.. నా ఎస్సీలు, నా బీసీలనే జగన్ అసలు స్వరూపం ఇదే... బీసీలు, ఎస్సీలను నిలబెట్టిన నీ కండకావరం ఇంకా తగ్గలేదు.. జనం బండకేసి కొట్టినా జగన్‌లో నియంత లక్షణాలు ఇంకా పోలేదంటూ, నెటిజన్లు తెగ విమర్శలు కురిపిస్తున్నారు. పాపం జగన్ టైమ్ బాగోలేదు. ఏం చేస్తాం?

# రైతు సంక్షోభం నేటికి ఒక పెద్ద సవాలు

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మహానాడు:**
మన దేశంలో వరి ఉత్పత్తి స్వాతంత్ర్య అనంతరం దాదాపు 8 రెట్లు పెరిగి, 14 కోట్ల మెట్రిక్ టన్నులకు చేరుకుందని, వరి ఉత్పత్తికి కావాల్సిన అన్ని వనరులు మరియు సాంకేతికత రైతుకి అందుబాటులోకి వచ్చినా, రైతు సంక్షోభం అనేది నేటికి కూడా ఒక పెద్ద సవాలుగానే మిగిలిపోయిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయ పడ్డారు. ఈ సంక్షోభానికి ఉత్పత్తికి సంబంధించిన అంశాలతో పాటు, స్టోరేజ్, మార్కెట్ కి సంబంధించిన సమస్యలు ప్రధాన కారణాలు అని పేర్కొన్నారు.

దాదాపు 5 కోట్ల మెట్రిక్ టన్నుల వరి ఎగుమతులలో, భారతదేశ వాటా దాదాపు 45 శాతంగా ఉందని, మన దేశం నుండి వివిధ రకాల వరి ధాన్యం సుమారు 100 దేశాలకు ఎగుమతి అవుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆఫ్రికా ఖండంలోని దేశాలు, లాటిన్ అమెరికాలోని కొన్ని దేశాలు మరియు యూరప్, అమెరికా మరియు ఆస్ట్రేలియా లాంటి అభివృద్ధి చెందిన దేశాలు సైతం వరి దిగుమతుల కోసం భారతదేశం వైపు చూస్తున్నాయని, ఈ అవకాశాలను మనం పూర్తి స్థాయిలో వినియోగించుకున్నట్లయితే మన రైతాంగానికి సరైన ధరతో పాటు పెద్ద మొత్తంలో ఉన్న మార్కెట్ నిల్వల సమస్య కూడా పరిష్కరించుకోవచ్చన్నారు.

ఈ నేపథ్యంలో తెలంగాణ లాంటి వరి మిగులు రాష్ట్రాలకు వరి ధాన్యాన్ని ఎగుమతి చేసే అవకాశాలు చాలా ఉన్నాయని, ఈ అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో మనం వెనకబడి ఉన్నామని తెలియజేశారు.

"అంతర్జాతీయ కమోడిటీ సంస్థ వారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క దేశంలో ప్రపంచ వరి సదస్సును గత 22 సంవత్సరాల నుండి నిర్వహిస్తూ, వరికి సంబంధించిన ఎగుమతి, దిగుమతి దారులతో పాటు ప్రముఖ వరి శాస్త్రవేత్తలు మరియు వరి పరిశ్రమకు సంబంధించిన ప్రముఖులను ఒక గొడుగు కిందకి తీసుకువచ్చి వరి అభివృద్ధికి కావాలసిన విధానపరమైన అంశాలను చర్చించి వరి ఎగుమతి, దిగుమతులను ప్రోత్సహించడంతో పాటు అభ్యుదయ రైతులు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి ఉత్పత్తిలో సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ సదస్సుకు దాదాపు 150 మంది విదేశి వరిధాన్యం ఎగుమతిదారులు, దిగుమతిదారులతో పాటు అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (పిలిప్పైన్స్) నుండి ప్రముఖ వరి శాస్త్రవేత్తలు మరియు దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి దాదాపు మరో 150 మంది వరి ఎగుమతిదారులు మరియు వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారు.

వీరితో పాటు రాష్ట్రంలోని అభ్యుదయ రైతులు మరియు రైస్ మిల్లర్లు, వరి విత్తన కంపెనీ ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు. మరియు ఈ సదస్సులో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీస్ కూడా భాగస్వామ్యం పంచుకుంటుందన్నారు"

ఈ సదస్సుతో తెలంగాణ రాష్ట్రానికి కలిగే ప్రయోజనాలు:

– ఈ సదస్సులో మన దేశీయ వరి ఎగుమతిదారులు, ఇతర



దేశాల నుండి వచ్చే ధాన్యం దిగుమతిదారులతో నేరుగా సంప్రదింపులు జరిపుకొనే అవకాశం ఉన్నది. తద్వారా మనం ఎగుమతిచేసే వరిధాన్యం అనేది ఇతర దేశాల దిగుమతిదారులకు అనుకూలంగా ఉన్నాయా, లేదా అని తెలసుకునే అవకాశం ఉంటుంది.

– అంతేకాకుండా ఏఏ దేశాలలో ఏ రకం వరి దిగుమతులకు డిమాండ్ ఉన్నది. ఎలాంటి నాణ్యతగల వరి రకాలు మన దేశం నుండి ఎగుమతిఅవుతున్నాయి అనే విషయాలు తెలుసుకునే అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుంది.

– దీంతోపాటు ఎలాంటి అధునాతనమైన రైస్ మిల్లర్లు వాడటం ద్వారా ఎగుమతికి కావాల్సిన నాణ్యతను పాటించవచ్చో రైస్ మిల్లర్లకు అవగాహన చేసుకునే అవకాశం ఉన్నది.

– వరిపండించే అభ్యుదయ రైతులు, ఎలాంటి యాజమాన్య పద్ధతులు పాటించి ఏ రకం వరి పండించినట్టయితే ఎగుమతికి అనుకూలమైన ధాన్యాన్ని పండించవచ్చొ తెలుసుకునే అవకాశం ఉన్నది.

– అంతేకాకుండా అంతర్జాతీయ వరి సంస్థ నుండి పాల్గొనే శాస్త్రవేత్తల నుండి విత్తనొత్పత్తిలో అందుబాటులో ఉన్న అధునాతన పరిజ్ఞానంను విత్తన పరిశ్రమ ప్రతినిధులు మరియు అభ్యుదయ రైతులు తెలుసుకునే అవకాశాన్ని ఈ సదస్సు కల్పిస్తుంది.


– 20 మంది విదేశి మరియు దేశీయ పరిశ్రమలు వారివారి ఉత్పత్తులను మరియు ఎగుమతులకు అనుగుణమైన వరిరకాలను ప్రదర్శిస్తారు. ఈ సమాచారం ఇటు రైతులకు మరియు దేశీయ వరి ఎగుమతిదారులకు ఎంతో ఉపయోగకరం.

– నాగార్జునసాగర్ పరివాహక ప్రాంతంలో సాగయ్యే HMT, సూర్యాపేట, నల్లగొండ, పెద్దపల్లి జిల్లాలలో పండించే 1010 బాయిల్డ్ రకం, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలలో పండే జై శ్రీరాం రకం, మహారాష్ట్ర నుండి తీసుకువచ్చి ఇక్కడ ప్రాసెసింగ్ చేసే IR64 (స్టీమ్ రైస్) నకు బయటి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. వీటి ఎగుమతుల అవకాశాలను ఈ సదస్సులో కంపెనీల మధ్య జరిగే వాణిజ్య ఒప్పందాల ద్వారా పెంచడానికి అవకాశం ఉన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. రేపు జరగబోయే సదస్సులో సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా మరో ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు

# వైసీపీ ఓటమికి కారణాలు ఇవే!

**30 సంక్షేమ స్కీములు రద్దు చేసినప్పటికీ, వైసీపీకి ఏమి ఆశించి ఓటు వేశారో ఆలోచించండి. మత మౌఢ్యానికి గురికాకుండ ఇప్పటికైనా బుద్ధిని ఉపయోగించండి.**

1. ఆదిపత్య కులాల కార్పొరేషన్లకు 7వేల కోట్లు కేటాయించి, ఎస్సీఎస్టీబీసీ,మైనార్టీ కార్పొరేషన్లకు కనీసం ఒక్క రూపాయి కేటాయించకపోవడం.
2. అనంతబాబు, తోట త్రిమూర్తులు లాంటి క్రిమినల్స్ ను ప్రోత్సహించి నందుకే వైసీపీ ఓటమికి ప్రధాన కారణం.
3. దళితులపై జరిగిన భయంకరమైన హత్యలే వైసీపీ ఓటమికి కారణం.
4. బటన్ నొక్కి డబ్బులు వేయడం వలన గెలవరని తేలిపోయింది. ఉచితాల వలన ఎలాంటి ప్రయోజనం లేదని వైసీపీ ఓటమి ద్వారా నిరూపణ అయింది.
5. కొంతమంది ఐఏఎస్ పరిపాలన నిర్వాకం వల్లనే ఓటమికి మరొక కారణం.
6. జిల్లాలు శాస్త్రీయంగా విడగొట్టకపోవడం వల్లనే ఓటమికి మరొక కారణం.
7. వైసీపీని గెలిపించేందుకు పార్టీలు పెట్టి, ఇండిపెండెంట్ల పోటీ వలనే ఓటమికి మరొక కారణం.
8. అంబేద్కర్ విదేశీ విద్య పేరు మార్చినందుకే ఓటమికి మరొక కారణం.
9. హైకోర్టు తీర్పును ధిక్కరించి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను కొనసాగించకుండా చేసినందుకే ఓటమికి మరొక కారణం.
10. ఉపాధ్యాయులను వేధించినందుకే ఓటమికి మరొక కారణం.
11. బహుజనులకు ప్రాథమిక విద్య నుండి అత్యున్నత విద్య వరకు చదవనీయకుండా అడ్డుకొన్నందుకే ఓటమికి మరొక కారణం.
12. వైద్య విద్యలో బీసీ ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు సరైన రిజర్వేషన్ కల్పించకపోవడం ఓటమికి మరొక కారణం.
13. ఆంధ్రప్రదేశ్ లో రోడ్ల గతిస్థితే ఓటమికి మరొక కారణం.
14. పేదల ఉసురు తగిలే జగన్ ఓటమి చెందారు.
15. తాగుబోతులు తమకు నాణ్యమైన మద్యాన్ని అందించకపోవడం వల్లనే వారు ఓడించారు.
16. ప్రభుత్వ వైద్యాన్ని నాశనం చేయడం వలన వైసీపీ ఓడిపోయింది.
17. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, ప్రభుత్వ ఉద్యోగులతో శతృత్వం. ఈ రెండే జగన్ కొంప ముంచాయి.




ఏ మనిషైనా తమ జీవితకాలంలో చేసిన తప్పొపులకు ప్రతిఫలాలను ఈ జీవితకాలంలోనే పొందుతారు. మనువాది జగన్మోహన్ రెడ్డి విషయంలో అది తేటతెల్లమయింది. మణిపూర్లో క్రైస్తవులను అత్యంత దారుణంగా చంపినప్పటికీ నోరు మెదపకుండా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గుడ్డిగా మద్దతు ఇచ్చాడు. స్పెషల్ స్టేటస్ ఇవ్వకపోయినప్పటికీ, పోల వరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించక పోయిన ప్పటికీ, స్టీల్ ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకొన లేకపోవటం వలన, అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేయకపోవడం వలన, లక్షల కోట్ల అవినీతికి పాల్పడం వలన, ఆంధ్రప్రదేశ్ అప్పులు నేటికీ పది లక్షల కోట్ల రూపాయలకు దాటి, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితి అత్యంత దిగువున ఉంది కనుకనే జగన్ ఓటమి చెందారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి జరుగుతుందో లేదో భవిష్యత్తులో చూద్దాం.

- శ్రీహరి

4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 07, జూన్ 2024

# సాక్షి, టీవీ9, ఎన్టీవీ, 10 టీవీ ప్రసారాలు బంద్

- స్వచ్ఛందంగా బ్యాన్ చేస్తున్న కేబుల్ ఆపరేటర్లు
- రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి ని దెబ్బతీసే విధంగా వార్తలు వండి వార్చడంతో కేబుల్ ఆపరేటర్ల ఏకగ్రీవ నిర్ణయం
- ఒకే రోజు 12 లక్షలు పడిపోయిన సాక్షి సర్క్యులేషన్
- ఆ టీవీ చానెళ్ల ఆదాయం ఢమాల్?

(అన్వేష్)

ఆంధ్రప్రదేశ్ లో సాక్షి, టివి9, ఎన్టీవీ, 10 టీవీ ప్రసారాలు బంద్ అయ్యాయి. స్వచ్ఛదంగా కేబుల్ ఆపరేటర్లు బ్యాన్ చేస్తున్నారు . రాష్ట్ర ప్రయోజనాలు, అభివృద్ధి ని దెబ్బతీసే విధంగా వార్తలు వండి వార్చడంతో కేబుల్ ఆపరేటర్ల ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఓ లు.. రాష్ట్ర అభివృద్ధి కి ఆటంకం కలిగించేలా వార్తలు ప్రసారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

రాష్ట్రంలో అధికారం మారి 48 గంటలు గడుస్తున్నా ఆయా ఛానెల్స్ యజమానుల తీరు మారకపోవడం, అందులో పనిచేసే జర్నలిస్టులు, యాంకర్లు ఇంకా రాష్ట్రం పై విషం చిమ్మడం, కొత్త ప్రభుత్వం కొలువు తీరకముందే వ్యతిరేక వార్తల తో రెచ్చిపోవడం, రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినేలా వార్తలు వండి వార్చడం వంటి అంశాలను కేబుల్ ఆపరేటర్లు సీరియస్‌గా తీసుకున్నారు. 5 ఏళ్ళ రాష్ట్రాన్ని నాశనం చేసారు. ఇప్పుడు కూడా మారకపోతే ఎలా అంటూ స్వచ్ఛందంగా ఆయా ఛానెల్స్‌ని బంద్ చేస్తున్నారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే ఫైబర్ గ్రిడ్ లో కూడా ఈ ఛానెల్స్ తక్షణమే ఆపాలని నిర్ణయం తీసుకున్నారు. మరో పక్క ఒకే రోజు 12 లక్షలు పడిపోయిన సాక్షి సర్క్యులేషన్ పడిపోయిన వార్త కూడా సంచలనం సృష్టించింది. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు, వాలంటీర్లు ఇలా అందరూ సాక్షి చదవాలి అని ప్రజా సొమ్ము దుర్వినియోగం చేసి 12 లక్షల ఫేక్ సర్క్యులేషన్ ను అధికంగా చూపించారు.

ఇప్పుడు ప్రభుత్వం మారడంతో అధికారులు మరు క్షణమే సాక్షి కనపడితే కాళ్లు విరగ్గొడతామ్ అని కింది స్థాయి అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. దాంతో ఒకే రోజు సాక్షి 12 లక్షల సర్క్యులేషన్ కోల్పోయింది.

### పడిపోనున్న ప్రకటన ఆదాయం?

గత ఐదేళ్ల పాటు జగన్‌కు శ్రమదానం చేసిన టీవీ 9, ఎన్టీవీ, 10టీవీ, సాక్షి ప్రసారాలు నిలిపివేయాలన్న కేబుల్ ఆటరేటర్ల నిర్ణయం, వాటి ఆదాయానికి గండికొట్టేలా కనిపిస్తోంది. ఎందుకంటే చానెళ్ల రీచింగ్-రేటింగ్ బట్టే వ్యాపార సంస్థలు ప్రకటనలు ఇస్తుంటాయి. పైగా టీవీ 9, ఎన్టీవీకి డిజిటల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఉండటంతో వాటికి అదనపు ఆదాయం వస్తోంది.

ఇప్పుడు కేబుల్ ఆపరేటర్లు వాటిని బంద్ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో, ఇక చానెళ్లు జనంలోకి వెళ్లలేవు. ఫైబర్ గ్రిడ్‌లో కూడా లేకపోవడం వల్ల ఇక ఆ చానెళ్లకు ఆర్థిక కష్టాలు తప్పేలా లేవు. మరోవైపు ప్రభుత్వ ప్రకటనలు కూడా వచ్చే అవకాశాలు దాదాపు శూన్యం. ఐదేళ్ల జగన్ ప్రభుత్వంలో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్, టీవీ 5 చానెళ్లకు ప్రకటనలు ఇవ్వకుండా నిషేధం విధించింది. ఫలిత ంగా ఆ చానెళ్లు ఆర్థికంగా భారీగా నష్టపోయాయి. ఇప్పుడు టీవీ 9, ఎన్టీవీ, 10 టీవీ ఆర్థిక పరిస్థితి కూడా అదేవిధంగా ఉండబోతోంది. ఐదేళ్ల పాటు సాక్షి పత్రిక-చానెళ్లకు ప్రకటనల కోసం సమాచార శాఖ బడ్జెట్‌ను ఊడ్చేసింది. సింహభాగం నిధులు దానికే కట్టబెట్టారు. దాదాపు వందకోట్ల రూపాయలు సాక్షికే ఇచ్చారని టీడీపీ గతంలోనే ఆరోపించింది. అటు డిజిటల్ కార్పొరేషన్ ద్వారా కూడా, సాక్షికి దోచిపెట్టడంతో జగన్ సొంత మీడియా ఆర్థికంగా బలపడింది.

కాగా.. వీటిలో టీవీ9, ఎన్టీవీకి చెందిన యాజమాన్య ప్రతినిధులు.. 'కమ్మకుల కార్డు'తో టీడీపీ ప్రభుత్వానికి చేరువయ్యే ప్రణాళికకు తెరలేపినట్లు ప్రచారం జరుగుతోంది. అనంతపురం జిల్లాకు చెందిన ఓ టీడీపీ ఎమ్మెల్యేను కులం కార్డు అడ్డుపెట్టుకుని.. కొద్దికాలం క్రితం భోజనానికి ఆహ్వానించిన ఓ టీవీ చానెల్ యజమాని.. ఇకపై తాను న్యూట్రల్‌గా ఉంటానని, ఆ విషయాన్ని చంద్రబాబుకు చెప్పాలని కోరినట్లు మీడియా వర్గాల్లో ప్రచారం జరిగింది.అదేవిధంగా బాబుకు సమీపంలో ఉండే వారిని సైతం, ఈ టీవీ సంస్థలు మేనేజ్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కులం కార్డు ద్వారా టీడీపీ సర్కారుకు దగ్గర కావాలన్నదే ఈ చానెళ్ల లక్ష్యమని తెలుస్తోంది. అటు బీజేపీలోని తమ 'కుల'వేల్పుల ద్వారా కూడా, పైరవీలకు తెరలేపినట్లు మీడియా వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

# అవినాష్ రెడ్డి ఎలా గెలిచాడబ్బా?!



కాంగ్రెస్ అభ్యర్థిగా వై.యస్. షర్మిలా రెడ్డి పోటీ చేసి, వై. యస్. వివేకానందరెడ్డి హత్య కేసును ప్రచారంలో కేంద్ర బిందువుగా చేయడంతో, కడపలో ముక్కోణ పోటీ వాతావరణం నెలకొన్నది. గెలవాల్సిన టిడిపి అభ్యర్థి చదిపిరాళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఓడారు! ఓడిపోవాల్సిన వైఎస్ఆర్సీపీ అభ్యర్థి వై.యస్. అవినాష్ రెడ్డి గెలిచారు! ఎలా?

కడప లోక్ సభ పరిధిలో ఏడు శాసన సభ నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో ఐదు స్థానాల్లో టీడీపీ పోటీచేసి నాలుగింటిలో విజయం సాధించింది. రెండు స్థానాల్లో పోటీచేసిన బిజెపి ఒక చోట గెలిచింది. ఏడింటిలో పోటీచేసిన వైఎస్ఆర్సీపీ పులివెందుల, బద్వేల్ లో మాత్రమే గెలిచింది.

ఏడు శాసన సభ నియోజకవర్గాల్లో టీడీపీ మరియు బిజెపి, రెండింటికీ కలిపి 6,25,199 ఓట్లు వచ్చాయి. వైఎస్ఆర్సీపీకి 6,00,351 వచ్చాయి. కాంగ్రెస్ పోటీ చేసిన ఆరు స్థానాలు మరియు సీపీఐ పోటీ చేసిన ఒక స్థానం కలిపి వచ్చిన ఓట్లు 57,858.

లోక్ సభ స్థానంలో వైఎస్ఆర్సీపీ అభ్యర్థి వై.యస్. అవినాష్ రెడ్డికి 6,05,143 ఓట్లు. టిడిపి అభ్యర్థి చదిపిరాళ భూపేష్ సుబ్బరామిరెడ్డికి 5,42,448 ఓట్లు. కాంగ్రెస్ అభ్యర్థి వై.యస్. షర్మిలా రెడ్డికి 1,41,039 ఓట్లు వచ్చాయి.

ఏడు శాసన సభ నియోజకవర్గాల్లో టిడిపి ం బిజెపికి వచ్చిన 6,25,199 ఓట్లన్నీ టిడిపి లోక్ సభ అభ్యర్థి చదిపిరాళ భూపేష్ సుబ్బరామిరెడ్డికి పోలై ఉంటే విజయం వరించేది! వైఎస్ఆర్సీపీ అభ్యర్థి వై.యస్. అవినాష్ రెడ్డి ఓడిపోయేవారే! కానీ, అలా జరగలేదు. టిడిపి లోక్ సభ అభ్యర్థి చదిపిరాళ భూపేష్ సుబ్బరామిరెడ్డికి 5,42,448 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే 82,751 క్రాస్ ఓటింగ్ జరిగినట్లు రూఢీ అవుతున్నది.

ఏడు శాసన సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ం సీపీఐకి కలిపి వచ్చిన ఓట్లు 57,858 ం క్రాస్ ఓటింగ్ జరిగిన 82,751 ఓట్లు కలిపితే 1,40,609. కాంగ్రెస్ అభ్యర్థి వై.యస్. షర్మిలా రెడ్డికి వచ్చిన ఓట్లు 1,41,039. ఈ గణాంకాలను బట్టి గెలవాల్సిన చదిపిరాళ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఓడారు. ఓటమి పాలుకావాల్సిన వై.యస్. అవినాష్ రెడ్డి గెలిచారు.

- టి. లక్ష్మీనారాయణ



# అట్లాంటాలో తెలుగు, వీర మహిళల సంబరాలు

- నారీ శక్తి పేరుతో విజయోత్సవం
- కూటమి గెలుపును స్వాగతిస్తూ కార్యక్రమం

**అమరావతి:** దిక్కులు పిక్కటిల్లే విజయాన్ని అందించిన ఆంధ్రా ప్రజల తీర్పు స్వాగతిస్తూ అట్లాంటా తెలుగుదేశం ఆడపడుచులు, వీర మహిళలు సంబరాలు అంబరాన్ని అంటేలా చేసుకున్నారు. ఏపీలో ఏ విషయాన్ని అయినా గమినిస్తూ ఏ అవసరం వచ్చినా తమ వంతు సహాయం చేయటానికి ముందుండే ప్రవాసాం ధ్రులలో ముఖ్యులు అట్లాంటా తెలుగు ప్రజలు. ఈ ఎన్నికలలో కూడా ముఖ్య భూమిక పోషించారు. కూటమి విజయాన్ని ఆస్వాదించటానికి "నారీ శక్తి" కది లింది. అట్లాంటాలో ఏ కార్యక్రమం జరిగినా ముందుండి ప్రోత్సహించే సంక్రాం తి రెస్టారెంట్ యాజమాన్యం, కాట్రగడ్డ కవిత, నిమ్మగడ్డ శ్రీనివాస్ ఈ ఈవెంట్‌కు సకల సదుపాయాలు అందించారు. స్పాంటేనియస్ డెసిషన్‌తో మహిళల ఆనందాన్ని అందరితో పంచుకోవటానికి భాగస్వాముల్కైన కాకాని మాధవి, కాట్రగడ్డ కవిత, ఆలూరి ఉష, వీరిశెట్టి వేద, ఆలోకం సుజాత తదితరులను అభినందించారు. ముందుగా ఆలోకం సుజాత ఎన్టీఆర్ ప్రతిమ ముందు విజయ దీపారాధన చేయటానికి పెద్దలను ఆహ్వానించారు. ఎట్టకేలకు రాష్ట్రం మళ్లీ భావితరాల అభ్యున్నతికి బాటలు వేస్తూ, ప్రజాహితమైన సంక్షేమాన్ని అందిస్తూ ప్రతిఒక్కరిని కలుపుకుపోయే న్కైపుణ్యం, పరిపాలనా దక్షత ఉన్న నాయకుడి చేతుల్లోకి రావటాన్ని హర్షించారు. అట్లాంటా వాసి వెనిగండ్ల రాము గుడివాడలో గెలుపును ప్రస్తావిస్తూ వారితో తమకున్న అనుబంధం గురించి ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వీడియో కాల్‌లోకి వచ్చి రాష్ట్ర రాజకీయాలలో ప్రవాసాంధ్రుల పాత్రను కొనియాడారు. చివరిగా కూటమి కేకులు కోసి ఆనంద నృత్యాలు చేశారు. ఇటువంటి నారీ శక్తి ని ప్రదర్శించే కార్యక్రమాలు మరిన్ని జరగాలని ఆకాంక్షించారు.









# లోకేష్‌కు అభినందనల వెల్లువ

### విజేతల భజం తట్టిన లోకేష్

**అమరావతి:** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఘన విజయం సాధించినందుకు ఇద్దరూ పరస్పరం అభినందించుకున్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధించిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ముఖ్య నాయకులు లోకేష్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భారీ మెజారిటీలతో చరిత్ర ను తిరగరాసినందుకు ఎమ్మెల్యేలను, ఎంపిలను, కష్టపడి పార్టీని గెలిపించిన నాయకులను, కార్యకర్తలను లోకేష్ అభినందించారు.ధ

లోకేష్‌ను కలసిన వారిలో బుచ్చయ్యచౌదరి, నన్నపనేని రాజకుమారి, అమర్‌నాథ్‌రెడ్డి, బోండా ఉమ, కేశినేని చిన్ని, నెట్టెం రఘురాం, కోటంరెడ్డి తదితరులున్నారు.





5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 06, జూన్ 2024

## చంద్రబాబుకు రేవంత్‌రెడ్డి అభినందనలు



హైదరాబాద్: ఏపీలో విజయం సాధించి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందన లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు కొనసాగాలని, విభజన చట్టానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను సహృద్భావ వాతావరణంలో పరిష్కరించుకునేందుకు సహకరించాలని కోరారు.

గురువారం మధ్యాహ్నం మహబూబాబాద్ నియోజకవర్గ ఫలితాలపై సమీక్ష జరిగింది. మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, విప్ రాంచంద్ర నాయక్, నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. అదే సమావేశం నుంచి రేవంత్ రెడ్డి చంద్రబాబుకు ఫోన్ చేసి మాట్లాడారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారం కోసం రాష్ట్రం ఎదురుచూస్తోంది

- ప్రతిపక్ష హెూదా పోయినా వైసీపీకి బుద్ధిరాలేదు
- వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు



వినుకొండ: నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మరోసారి చంద్రబాబు ప్రమాణ స్వీకారం కోసం యావత్ రాష్ట్రం వేయికళ్లతో ఎదురు చూస్తోందని వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు పేర్కొన్నారు. తెదేపా అధినేత చంద్రబాబును ఉండవల్లిలోని ఆయన నివాసంలో వినుకొండ ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు, లీలావతి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మూడోసారి విజయం సాధించిన జీవీని చంద్రబాబు అభినందించా రు. అనంతరం వినుకొండకు వచ్చిన ఆయన విలేఖరులతో మాట్లాడారు. ప్రజ లు ఈడ్చికొట్టినా ఇప్పటికీ వైకాపా నాయకులు, వారి అధ్యక్షుడు జగన్‌రెడ్డి నిజాయతీగా ఆత్మపరిశీలన చేసుకోకుండా తిరిగి ప్రజలపై నిందలు వేయాలని చూస్తుండడం వారి దివాళకోరుతనానికి నిదర్శనమన్నారు. కనీసం ప్రతిపక్ష పార్టీ హెూదాకు కూడా నోచుకోకుండా మూడవ స్థానానికే పరిమితమైన నేపథ్యంలో వారి కళ్లు నేలకు దిగితే మంచిదన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు పూర్తయిన తర్వాత పోలవరం, అమరావతి పునర్మిర్మాణం, పరిశ్రమలు, పెట్టుబడులకు ఆహ్వానంతో పాటు గడిచిన ఐదేళ్ల దుర్మార్గాలను ఒక్కొక్కటిగా ఆధారాలతో బయటపెట్టి చట్టప్రకారమే వైకాపా దొంగల ముఠాపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కృష్ణా జిల్లాలో ఆ పిచ్చికుక్కలను వదిలేది లేదు

- తెలుగుదేశం పార్ట్ 1 చూశారు..ఇక పార్ట్ 2 చూస్తారు
- ఇక జగన్ జీవితం జైలుకే... సజ్జల కూడా త్వరలోనే వెళతాడు
- బెట్టింగ్‌ల కోసం చేసిన ఫేక్ సర్వే..ఆరా మస్తాన్ సర్వే
- జగన్, కేటీఆర్ కలిసి పోటీ చేసినా లోకేష్ మెజార్టీ రాలేదు
- బీసీల వ్యతిరేకి జగన్.. ఇక రాజకీయాలకు స్వస్తి పలకాల్సిందే
- చంద్రబాబును విమర్శించారు.. అందుకే ప్రతిపక్ష హెూదా దక్కలేదు
- టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శలు


విజయవాడ: ఏపీలో ఎన్నికలకు సంబంధించి ప్రజల తీర్పు ఎలా ఉందో చూశారు.. ఈ ఎన్నికల ఆరా మస్తాన్ సర్వే ఏమైందో చూశారు.. కేవలం బెట్టింగ్‌ల కోసం జగన్ అండ్ కో చేసిన ఫేక్ సర్వే అని టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా వేదిక కూల్చిన దగ్గర నుంచి టీడీపీపై పెట్రేగిపోయిన వైసీపీ నాయకులను వాళ్ల నియోజకవర్గాలలో వాళ్ల కార్యకర్తలే తరిమికొట్టారని తెలిపారు. చంద్రబాబు కుటుంబాన్ని విమర్శించిన కృష్ణా జిల్లాలో ఉన్న పిచ్చి కుక్కలను మాత్రం వదిలేది లేదని హెచ్చరించారు. చంద్రబాబును అసెంబ్లీలో వైఎస్సార్ ఫినిష్ చేస్తానని అన్నాడు. కానీ భగవంతుడు ఆయననే లేకుండా చేశాడు. జగన్ కూడా అనేక వ్యాఖ్యలు చేశాడు. దేవుడు ప్రతిపక్ష హెూదా కూడా లేకుండా చేశాడని ఎద్దేవా చేశారు. కేంద్రంలో చంద్రబాబు కీ రోల్ పోషిస్తున్నాడు.. మాకు



అంతకంటే ఆనందం లేదన్నారు. పవన్‌ను మూడు పెళ్లిళ్లు అని విమర్శించారు.. ఇప్పుడు జగన్‌కు రంకు మొగుడు అయి కూర్చున్నాడని వ్యాఖ్యానించారు. జగన్, కేటీఆర్ ఇద్దరూ కలిసి పోటీ చేసినా లోకేష్‌కు వచ్చిన మెజార్టీ రాలేదు. మంగళ గిరి నియోజకవర్గంలో బీసీలంతా లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారు. జగన్ బీసీల వ్యతిరేకి అని...ఇక ఆయన రాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిందేనన్నారు. ఇక జగన్ జీవితం జైలుకేనని వ్యాఖ్యానించారు. జగన్ మూడు జన్మలెత్తినా సరే తరగని శిక్షలు పడతాయి. త్వరలోనే సజ్జల రామకృష్ణారెడ్డి జైలుకు వెళతా డని తెలిపారు. 2024 జూన్ 4న తెలుగుదేశం పార్ 2 వచ్చింది. ఇప్పటివరకూ ఉన్నది పార్ట్ 1. ఇంకో 45 సంవత్సరాలు టీడీపీకి తిరుగులేదని చెప్పారు.

## కౌంటింగ్ తర్వాత కేసులపై దర్యాప్తు వేగవంతం

- ఇప్పటికీ 60 మందిని అరెస్టు చేశాం
- పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్



నరసరావుపేట: పల్నాడు జిల్లాలో కౌంటింగ్ సందర్భంగా ఫలితాలు విడుదలైన తర్వాత నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం చేశామని, ఇప్పటికీ 60 మందిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నా కొంతమంది గుంపులుగా చేరి గ్రామాల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రభుత్వాస్తులను ధ్వంసం చేసి ప్రత్యర్థుల ఇళ్లపై దాడులు చేసిన సంఘ టనలపై కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటివరకు 38 కేసులు నమోదు చేసి 274 మందిని గుర్తించి 85 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కొంతమంది పరారీలో ఉన్నారని, త్వరలోనే పట్టుకుంటామని వివరించారు. ఒక్కరోజే వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో 72 మందిని అరెస్టు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లపై దాడులు చేసినా, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసినా, వ్యక్తిగత దాడులకు పాల్పడినా వారిపై కేసులు నమోదు చేసి జైళ్లకు పంపించడం జరుగుతుందని హెచ్చరిం చారు. ప్రజలెవరూ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడరాదని, కవ్వింపు చర్యలకు పాల్పడరా దని, విజయోత్సవ ర్యాలీలకు దూరంగా ఉండాలని సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వారంలో వైసీపీ ఎమ్మెల్యేలు జంపింగ్

- పులివెందులలో నామరూపం కాబోతుంది
- బీజేపీకి నాయకులు లైన్ కడుతున్నారు
- లిక్కర్ కుంభకోణంలో భారతి హస్తం
- భారతి రాజ్యాంగంతో వ్యవస్థల భ్రష్టు
- జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



విజయవాడ: జమ్మలమడుగు ఎమ్మెల్యేగా గెలిచిన ఆదినారా యణరెడ్డి వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. గెలిచిన తర్వాత గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన ఆయన బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డిలతో భేటీ అయ్యారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల్లో వైసీపీ 11 అసెంబ్లీ స్థానాలు, 4 ఎంపీ స్థానాలు ఇచ్చి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. వివేకా కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డిపై చర్యలు ఉంటాయని వ్యాఖ్యానించారు. ఇప్పటికే బీజేపీలో చేరుతామని క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు ప్రజలు స్వస్తి పలి కారని వ్యాఖ్యానించారు. వారం రోజుల్లోపే వైసీపీ ఎమ్మెల్యేలు జంపింగ్‌కు సిద్ధం అవుతున్నారు. పులివెందులలో వైసీపీ నామరూపం కాబో తుంది. ఆ పార్టీ నాయకులు బీజేపీకి లైన్ కడుతున్నారని పేర్కొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి భారతి రాజ్యాంగం అధికారంలోకి తీసు కొచ్చారని, ఢిల్లీ లిక్కర్ కేసులో భారతి హస్తం ఉందని వ్యాఖ్యానించారు. వైసీపీ నాయ కులు వ్యవస్థలను భ్రష్టు పట్టించారన్నారన్నారు. రాష్ట్రంలో కూటమి గెలుపునకు పవన్ కళ్యాణ్ తోడ్పడ్డారని తెలిపారు. జమ్మలమడుగులో కేంద్రం ఇచ్చిన 23 వేల ఇళ్ల స్థలాలు ఇచ్చాము. అవన్నీ కట్టి తీరుతామని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ కార్యక ర్తలను కూడా ఇబ్బంది పెట్టారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటంలో కూటమి ప్రధాన పాత్ర పోషించబోతుందని వ్యాఖ్యానించారు.


## హాస్టల్‌కు రెడ్డి పేరు..రెచ్చిపోయిన జనసైనికులు

- కర్రలు, రాళ్లతో దాడి చేసి అద్దాలు, కుండీల ధ్వంసం
- యజమానితో కాళ్లు పట్టించుకున్న వైనం



గుంటూరు : హాస్టల్ నేమ్ బోర్డుపై రెడ్డి అని ఉన్నందుకు హాస్టల్ యజమానిపై జనసైనికులు దాడి చేసి కాళ్లు పట్టించుకున్న ఘటన గుంటూరు లక్ష్మీపురంలో చోటుచేసుకుంది. హాస్టల్ పేరులో రెడ్డి అని ఉన్నందుకు యజమానిని కొట్టిన జనసైనికులు హాస్టల్ మీద కర్రలు, రాళ్లతో దాడి చేశారు. హాస్టల్ యజమాని చేత బలవం తంగా మోకాళ్లపై కూర్చోబెట్టి కాళ్లు పట్టించుకున్నారు. అంతే కాకుండా హాస్టల్‌లోని అద్దాలను, పూల కుండీలను ధ్వంసం చేశారు.







# దటీజ్..బాబు!

ఇవాళ దేశ రాజధానిలో అద్భుత దృశ్యాలు. ప్రతి తెలుగువాడూ అబ్బురపడే సంఘటనలు ఆవిష్కృతమయ్యాయి. దేశ స్టాక్ మార్కెట్ కుప్పకూలుతుంటే నాయుడి నోటి నుండి వెలువడిన ఒకే ఒక్క మాటపై నిలదొక్కుకొంది. నేను ఎన్డీయేకి మద్దతు ఇస్తున్నాను అనంగానే. ఎవరన్నా ఊహించారా.. అని ఒక నాలుగు దశాబ్దాలుగా నాయుడిని గమనించేవారిని అడిగితే నవ్వుతారు, అడిగిన వారి అమాయకత్వంను చూసి.

ఒక పదేళ్లుగా మన వేంకటేశ్వరస్వామి ప్రతిమలను ఢిల్లీకి తీసుకువెళ్లి, ఇచ్చి, నమస్కరించేవాళ్లను చూసి మన ఆత్మగౌరవం ఇదా అని ప్రశ్నించే వారికి దిమ్మతిరిగేలా.. భాజాపా అధ్యక్షుడు %ఽ% దాని నంబర్ 2 నాయకుడు అమిత్ షా గారి వద్ద పుష్పగుచ్ఛం అందుకునే గౌరవం నాయుడు పొందిన అరుదైన సన్నివేశం ఆవిష్కృతమైంది.

జాతీయ మీడియా మహిళా జర్నలిస్టులు అంతా పోటీపడుతూ సెల్ఫీ దిగారు నాయుడితో. క్రేజ్ ఆఫ్ చంద్రబాబు నాయుడు అంటే నవ్వుతారు బిల్ గేట్స్ ని పాత స్నేహితుడిలెక్కన గేట్స్ అని ముద్దుగా పిలిచే ది గ్రేట్ చంద్రబాబు నాయుడి గురించి తెలిసినవారు.

ఢిల్లీ ఎయిర్పోర్టులో నాయుడు కనిపిస్తే వచ్చి పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి మన ఇరుగుపొరుగు రాష్ట్రాలు పరస్పర సహకారం కోరుతూ అర్థించాను అని, ఆ అపూర్వ ఘటనను తన ట్విట్టర్ వేదిక ద్వారా తమిళనాడు సీఎం స్టాలిన్ పోస్టు కూడా పెట్టారు.

ది గ్రేట్ లెజెండ్ నాయుడి గురించి రజినీకాంత్ ఒక మాట అన్నాడు. గుర్తుందా. ఆయన తెలుగురాష్ట్రాలు మాత్రమే గౌరవించే వ్యక్తి కాదు, దేశం కోరుకునే శక్తి, ప్రపంచం మెచ్చే నాయకుడు అని.

రేయ్ గల్లీ దరిద్రులారా.. బెయిల్ మీద ఉన్న ఒక 420 కేడీ జగన్, నిష్ఠ దరిద్రులతో తిట్టించి, అరెస్ట్ చేసినా.. ప్రపంచంలో ఏ తెలుగువాడూ.. దేశంలో చదువుకున్న ఎవడూ.. ప్రపంచ నాయకులు ఎవరూ ఆయన తప్పుచేశాడు అని నమ్మకుండా.. ఆయన క్షేమం కోసం సంఘీభావం ఎందుకు వ్యక్తం చేశారో అప్పుడే తెలులుకోవాల్సింది.

చాలా ఆలస్యంగా తెలుసుకొన్నారు. ఆయనను ఏ తప్పుడు కేసుల్లో అరెస్ట్ చేశారో ఆ సిఐడి అధికారులు అమెరికా పారిపోవడానికి అనుమతులు అడిగి, ఆ విషయం తెలిసి, మీడియాలో వచ్చేసరికి ఎక్కడికి వెళ్లినా తప్పించుకోలేమని సెలవు రద్దు చేసుకొంటున్నారు. ఆ ఆఫీసు నుండి పూచిక పుల్ల పోకూడదు అని అనేసరికి, గజగజ వణికిపోతోన్నారు.

నిప్పులాంటి చంద్రబాబును ముట్టుకొన్న ప్రతిఒక్కడూ.. ఎందుకు పెట్టుకొన్నామా అని భయపడిపోతున్నారు.

ఆయన ఏమి కోరినా కాదనే ఈ సమయంలో.. దేశం కోసం %ఽ% రాష్ట్రం కోసం ఆయన హుందాగా పదహారు ఎంపీ స్థానాలతో.. ప్రజలను %ఽ% రాష్ట్రాన్ని గెలిపించేలా ప్రవర్తిస్తున్నారు. 25కు 25 ఇస్తే మెడలు వంచేస్తా అన్న 420 గానీ.. ఆయన స్థానంలో వుండివుంటే ఈ పాటికి తన కేసులు కొట్టేయమని పాదాల దగ్గర పడి తెలుగువాడి గౌరవాన్ని తాకట్టుపెట్టేవాడు.

ఇప్పుడే ఏమయ్యింది.. ఎప్పుడు బెయిలు రద్దు అవుతుందా.. శిక్షపడుతుందా.. లేదా కొత్తకేసులో లోపల వేస్తారా.. దేశం విడిచిపారిపోవాలా అని ఆలోచిస్తూ.. నిద్రలేని కాళరాత్రులు నిన్నటి నుండి మొదలైంది జగనుకు. అదే పెద్ద శిక్ష. చట్టం %ఽ% న్యాయం ప్రకారం, తాను చేసుకొన్న కర్మ ప్రకారం అనుభవించబోయే క్రిమినల్ జగన్ మాటలను నమ్మి, చులకనగా చూసిన ప్రతి ఒక్కడూ సిగ్గుపడేలా.. వాగిన ప్రతి ఒక్కడూ వణికిపోయేలా నాయుడి టైం నడుస్తోంది.

ప్రతి తెలుగువాడూ ఉప్పొంగిపోతూ.. ఇదిరా మన తెలుగువాడి ఘనత అని గర్వపడే రోజులు వచ్చాయి. బి హేపీ.

- చాకిరేవు

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024



ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

# వంద మంది రేవంత్‌లు వచ్చినా బీఆర్ఎస్‌ను పీకలేరు

- బీజేపీకి అవయవదానం చేసింది కాంగ్రెస్ పార్టీనే
- ఆ పార్టీ గెలుపు కోసమే ఓట్లు బదిలీ చేశారు
- బీఆర్ఎస్ నేతలు ఎర్రోళ్ల శ్రీనివాస్, దేవిప్రసాద్

**హైదరాబాద్:** తెలంగాణ భవన్‌లో గురువారం బీఆర్ఎస్ నేతలు జి.దేవిప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్ గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆడలేక మద్దెల ఓడు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని, బీఆర్ఎస్‌పై ప్రేలాపనలు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వాస్తవానికి ఓట్లు బదిలీ చేసింది సీఎం, మంత్రులు, విప్పులేనని తెలిపారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించేందుకు కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థులను దింపిందని పేర్కొన్నారు. సిద్దిపేటలో మా నేత హరీష్ రావు బీజేపీకి ఓట్లు బదిలీ చేశారని నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. రేవంత్ సొంత గ్రామం కొండారెడ్డి పల్లిలో బీజేపీకే ఆధిక్యత వచ్చింది. అంటే రేవంతే బీజేపీకి ఓట్లు బదిలీ చేశారా? అని ప్రశ్నించారు. కొండంగల్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో 30 వేలకు పైగా మెజారిటీ తెచ్చుకున్న రేవంత్ ఈ ఎన్నికల్లో 22 వేలకు పడిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ వస్తే మహబుబ్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచే వారు. బీజేపీకి ఓట్లు బదిలీ చేసి అక్కడ డీకే అరుణను గెలిపించారు ..మంత్రులే



బీజేపీకి అవ యవదానం చేశారని వ్యాఖ్యానించారు. మంత్రుల నియోజకవర్గాల్లో అప్పటికీ ఇప్పటికీ ఓట్లు తగ్గాయి. ఆరునెలల పాలనలో కాంగ్రెస్ విఫలమైంది. అందుకే 8 సీట్లకు పరిమితమైంది. ఎందుకు పోయాయో కాంగ్రెస్ సమీక్ష చేసుకోవాలని సూచించారు. సముద్ర కెరటం పడి లేచినట్టే బీఆర్ఎస్ పడుతుంది ..మళ్లీ లేస్తుందని, తమపై పిచ్చి ప్రేలాపనలు ఆపాలని హితవుపలికారు.

### పాలన మీద దృష్టిసారించాలి

దేవిప్రసాద్ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు 2014లో 11 సీట్లు, 2019లో 9 సీట్లు సాధించాం. కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇంతకన్నా ఎక్కువ సీట్లు సాధించింది. 8 సీట్లు సాధించి రేవంత్ రెడ్డి ఎగిరెగిరి మాట్లాడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కువ ఓట్లు తెచ్చుకున్న కాంగ్రెస్ ఇప్పుడు ఎందుకు తక్కువ తెచ్చుకుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ బూడిద అయిందని రేవంత్ అధికార మదంతో మాట్లాడుతున్నారు. వెయ్యి మంది రేవంత్‌లు, వంద మంది మోదీలు వచ్చినా బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేరని సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ మీద శాపనార్థాలు పెట్టే బదులు పాలన మీద దృష్టి పెట్టాలని హితవుపలికారు. అమరవీరుల జాబితా కూడా సరిగా తయారు చేయని అసమర్థుడని ధ్వజమెత్తారు.

## టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై సీఐడీకి జనసేన ఫిర్యాదు

- కేసు నమోదు చేసి పాస్‌పోర్ట్ సీజ్ చేయాలి
- లుక్ అవుట్ నోటీసులు జారీ చేయాలని వినతి

**తిరుపతి:** నగరంలోని సీఐడీ కార్యాలయంలో టీటీడీ ఈవో ధర్మారెడ్డిపై జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. అర్హత లేకపోయినా జగన్ ఆశీస్సులతో ఐదేళ్ల పాటు ఈవోగా వందల కోట్లు దోచేశారని, కూటమి రావడంతో ధర్మారెడ్డి విదేశాలకు పారిపోయేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. టీటీడీలో ఆభర ణాలు, నిధులు, శ్రీవారి డబ్బులు వెనకేసుకున్నారని పేర్కొన్నారు. ప్రభు త్వం ఏర్పాటు అయిన 24 గంటలు గడవకముందే లీవ్ కావాలంటే అర్థం చేసుకోవాలని, సీఐడీ కేసు నమోదు చేసి పాస్ పోర్ట్ సీజ్ చేయాలని, అవసం మైతే లుక్ అవుట్ నోటీసులు ఇవ్వాలని కోరారు. టీటీడీ లెక్కలు కొత్త ఈవో చూసిన తరువాత ఆయన రిట్మైర్‌మెంట్‌కు అనుమతించాలని, ఆయనపై టోల్ గేట్‌లలో నిఘా పెట్టాలని సూచించారు.

## కంగ్రాట్స్ చంద్రబాబు సార్.. - పీవీ సింధు


**అమరావతి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు అభినందనలు తెలిపారు. 'మీ దార్శనిక నాయకత్వం నిస్సందేహంగా ఏపీని పురోగతి వైపు నడిపిస్తుంది. నా కెరీర్ తొలి నాళ్లలో మీ నుంచి నాకు అమోఘమైన మద్దతు లభించింది. అప్పుడు మీరు చూపిన ఆప్యాయత ఎప్పటికీ



గుర్తుంటుంది. మిమ్మల్ని మళ్లీ సీఎంగా చూస్తుండటం సంతోషాన్నిస్తోంది సార్' అంటూ ట్వీట్ చేశారు. అలాగే పవన్ కళ్యాణ్, పురంధేశ్వరికి అభినందలు తెలిపారు.

## చంద్రబాబుకు మంత్రి తుమ్మల శుభాకాంక్షలు

**అమరావతి:** ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న చంద్రబాబుకు తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అభినందనలు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి మెలిసి పనిచేయాలని ఆకాంక్షిం చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ తరపున ఆంధ్రప్రదేశ్‌లో కొలువు దీరనున్న కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు చెప్పారు.






### త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి
# ఉద్యోగుల సమస్యలు

- త్రిసభ్య కమిటీ సభ్యులు చిన్నారెడ్డి, కోదండరాం వెల్లడి
- టీజీవో, టీఎన్‌జీవో సంఘాల ప్రతినిధులతో భేటీ


**హైదరాబాద్:** ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సభ్యులు జి.చిన్నారెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం లతో రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం, రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సం ఘం అధ్యక్షులు, నాయకులు, ప్రతినిధులు గురువారం నాంపల్లి టీజేఎస్ కార్యాలయంలో సమావేశమ య్యారు. పలు అంశాలపై వారు చర్చించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్ వివరించారు. ఈ సమస్యలను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషిచేస్తామని చిన్నారెడ్డి, కోదండరాం తెలిపారు. ఈ ప్రభుత్వం ఉద్యోగులు, అధికారులు, ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని, వారి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ ఉద్యో గులు, ఉపాధ్యాయుల సంఘాలతో త్వరలోనే సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులతో త్వరలోనే సమావేశం నిర్వహించాలని టీజీఓ, టీఎన్‌జీవో నాయకులు కోరగా సానుకూలంగా స్పందిం చారు. ఈ సమావేశంలో టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టీఎన్‌జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల తీరుపై జగన్ వద్ద నేతల అనుమానం


- పార్టీ ముద్రపడిన గ్రామాల్లోనూ ఓట్లు రాలేదు
- ఈవీఎంలను పరిశీలించాల్సిన అవసరం ఉంది
- కుట్రలు చేసినా 40 శాతం ఓటింగ్ వచ్చింది
- పార్టీ పునర్వైభవం సాధిస్తుందని విశ్వాసం
- రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ దాడులపై ఆందోళన
- కార్యకర్తలకు అండగా ఉండాలని జగన్ సూచన
- గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడి

**అమరావతి:** వైసీపీ అధినేత జగన్‌ను తన క్యాంపు కార్యాలయంలో గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు ఎమ్మెల్సీలు, ఇటీవల ఎన్నికల్లో పోటీ చేసిన అభ్య ర్థులు కలిశారు.

ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రజలకు మంచి చేశాం. కచ్చితంగా పార్టీ పునర్ వైభవం సాధిస్తుం దని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈవీఎం మేనేజ్ మెంట్ అనుమానాలు, ఈసీ, కొంతమంది పోలీ సు అధికారుల కుట్రల నేపథ్యంలో కూడా సీట్లు గణనీయంగా తగ్గినా కూడా 40 శాతం ఓటింగ్ రావడం వెనుక ఐదేళ్ల పాటు చేసిన కార్యక్రమాలే నిదర్శన మని పేర్కొన్నారు. రానున్న కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై కచ్చితం గా ప్రజల దృష్టి ఉంటుందని, ఈ ఐదేళ్ల పాలనతో కచ్చితంగా బేరీజు వేసుకుం టారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన విశ్వసనీయ పార్టీగా వైసీపీ ప్రజల మనసులో ఉందని, పునర్ వైభవానికి ఇదే గట్టిపునాది అని పేర్కొన్నారు. ఎన్నికలు జరిగిన తీరుపై అనే సందేహాలను వ్యక్తం చేశారు. పార్టీ ముద్రపడిన గ్రామాల్లో కూడా ఓట్లు రాకపోవడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఈవీఎంల వ్యవ హారంపై ఒక పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమి ఏర్ప డిన తర్వాత ఎన్నికల్లో తీవ్ర అక్రమాలకు పాల్పడ్డా రని, ఎన్నికల సంఘం, అనుకూల అధికారులు, పోలీసు అధికారుల మధ్య కుమ్మక్కు నడిచిందన్న అనుమానం వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాకముందే రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ దాడులపై పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలకు హాని తలపెట్టడమే కాకుండా ఆస్తుల విధ్వంసాలకు దిగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు అండగా నిలవాలని జగన్ వారికి సూచించారు. న్యాయపరంగా తీసుకోవాల్సిన వాటిపై పార్టీ పరంగా చర్యలు తీసుకుంటున్నామని, గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు.




బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్‌ని కలిసి కూటమి ఘన విజయంపై అభినందనలు తెలియచేసిన జనసేన సోషల్ మీడియా ఇంచార్జి జి.క్రాంతి ప్రక్కనే బిజెపి సోషల్ మీడియా ఇంఛార్జి కేశవ్ కాంత్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. వంశీకృష్ణను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు. బలరాం నాయక్‌ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.







**అమరావతి:** మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, బ్రాహ్మణి దంపతులు

7
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ గురువారం 06, జూన్ 2024

## ముగిసిన ఎన్నికల కోడ్

- తక్షణమే ఉత్తర్వుల అమలు
- సీఈవో ముకేష్‌కుమార్ మీనా




**అమరావతి, జూన్ 6:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలును నిలుపుదల చేస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్‌కుమార్ మీనా ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 16న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఈ ప్రవర్తన నియమావళి జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసిన తదుపరి 48 గంటల వరకు అమల్లో ఉందన్నారు. ఎన్నికల్లో వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో 25 పీసీలకు, 175 ఏసీలకు అభ్యర్థుల జాబితాను ఖరారు చేయడంతో రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగిసిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలును గురువారం సాయంత్రంతో నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు.




## పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో మరోసారి ఊరట లభించింది. ఈవీఎంల ధ్వంసం సహా 4 కేసుల్లో మధ్యంతర ముందస్తు బెయిల్ ను పొడిగించింది. వారంపాటు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఆదేశించింది. ఈ కేసులపై గురువారం తదుపరి విచారణ చేస్తామని తెలిపింది. కాగా పిన్నెల్లిని అరెస్టు చేస్తారని ఊహాగానాలు వచ్చిన విషయం తెలిసిందే.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- బాలుడికి తీవ్రగాయాలు
- తాళ్లపల్లి పవర్‌గ్రిడ్ సమీపంలో ఘటన

**మాచర్ల:** తాళ్లపల్లి పవర్ గ్రిడ్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా బాలుడికి తీవ్రగాయాలయ్యాయి. తెలంగాణ ప్రాంతం నాగార్జునసాగర్ సమీపంలోని నెల్లికలు తండాకు చెందిన సావిటి బాలు మాచర్ల పట్టణంలోని సిమెంట్ వరలు తయారు చేసే కంపెనీలో



పనిచేస్తుంటాడు. ఎన్నికల సందర్భంగా నెల్లికలు తండాకు వెళ్లి శుక్రవారం నుంచి పనిలోకి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై భార్య, కుమారుడితో కలిసి మాచర్ల వస్తుండగా తాళ్లపల్లి పవర్ గ్రిడ్ దగ్గర ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొనడంతో సావిటి బాలు(30)తో పాటు గుద్దిన వాహనంపై ఉన్న గుర్తుతెలియని వ్యక్తి కూడా మృతిచెందాడు. తీవ్ర గాయాలైన కుమారుడు ఈశ్వర్‌ను 108లో మాచర్ల ప్రభుత్వాసుపత్రికి 108 ద్వారా తరలించి చికిత్స అందిస్తున్నారు. చనిపోయిన రెండో వ్యక్తి వివరాలు ఇంకా రాలేదు.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలి
- సీఎస్‌ను కలిసిన కోదండరామ్, టీఎన్జీవో, టీజీవో నేతలు

**హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి టీజీవో, టీఎన్జీఓ అధ్యక్షులు త్రిసభ్య కమిటీ సభ్యులు గురువారం చిన్నారెడ్డి, కోదండరాంలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా ఉద్యోగుల పెండిరగ్ డీఏల మంజూరు, హెల్త్ కార్డ్స్, 317 జీవో సమస్యలు, సీపీఎస్ రద్దు, ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యోగు లు 144 మందిని వెనక్కి తేవడం, గచ్చిబౌలి ఇళ్ల స్థలాలు బీటీఎన్జీవో సొసైటీకి ఇప్పించడం, ఉద్యోగుల పెండిరగ్ బిల్లులు మంజూరు, నూతన జిల్లాలకు అదనపు కేడర్ స్ట్రెంత్ మంజూరు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రితో చర్చించారు. ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకారాన్ని అందజేస్తానని శేషాద్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయ ణ గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ముజీబ్, నగరశాఖ శ్రీకాంత్, మల్లారెడ్డి, టీజీవో నాయకులు పరమేశ్వరరెడ్డి, నరహరిరావు, శ్రీనివాసమూర్తి, సచివాలయం సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, జనార్దన్ రెడ్డి, నరహరిరావు, నాల్గో తరగతి అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, డ్రైవర్ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును గురువారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా అభినందనలు తెలిపారు.

## టీడీపీ దాడులపై గవర్నర్ జోక్యం చేసుకోవాలి

- రాష్ట్రంలో భయానక వాతావరణం నెలకొంది
- ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ కల్పించండి
- ఎక్స్ వేదికగా వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి



**అమరావతి:** రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలపై జరుగుతున్న దాడులపై ఎక్స్ వేదికగా వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలపై దాడులతో భయానక వాతావరణం ఏర్పడిరది. ప్రభుత్వం ఏర్పాటు కాక ముందే టీడీపీ మురాలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు వంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల ను ధ్వంసం చేస్తున్నారు. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికార పార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మా రింది. ఐదేళ్లుగా ప్రశాంతంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణా లకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని కోరారు. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకు, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటామని తెలిపారు.

## వైకాపా ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలు

- చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు
- తెదేపా అధినేత చంద్రబాబుకు శుభాకాంక్షలు



**చిలకలూరిపేట:** ఇప్పటికైనా ప్రజలపై నిందలు వేయడం, సాకులు మాని వైకాపా, జగన్ రెడ్డి ఓటమిని హుందాగా అంగీకరిస్తే మేలని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హితవు పలికారు. చంద్రబాబు వంటి అలు పెరుగని పోరాటయోధుడిని అవమానించి, అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసిన రోజే వాళ్ల గొయ్యి వాళ్లే తవ్వుకున్నారని ఇంకా గ్రహించ లేక పోతే ఎలా అని చురకలు వేశారు. ఆయన గురువారం పార్టీ అధినేత చంద్రబాబును ఉండవల్లిలోని నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలకలూరి పేట నుంచి 33 వేలకుపైగా ఓట్లతో గెలుపొందిన ప్రత్తిపాటిని చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మాట్లాడిన ప్రత్తిపాటి కార్యకర్తలు, నాయకుల్లో చంద్రబాబు నింపిన స్ఫూర్తే తమను మళ్లీ ఈ స్థాయిలో తలెత్తుకుని నిల్చునేలా చేసిందని తెలిపారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓట్లతోనే బీజేపీ గెలుపు

- చేవెళ్లలో కలిసికట్టుగా పనిచేశాం
- ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల:** చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి బీజేపీ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. మోదీ వేవ్ చెవెళ్లలో వచ్చింది కాబట్టే ఇం త మెజారిటీ వచ్చింది. అందరం కలిసి పనిచేయడం వల్ల గెలుపు సాధించాం. బీఆర్ఎస్, కాంగ్రెస్ వాళు కూడా బీజేపీకి వేయడం వల్లే గెలుపు వచ్చిందని తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణాలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందన్న నమ్మకం ఉందన్నారు. గత ప్రభుత్వం ఖర్మ ఇప్పటి ప్రభుత్వం అనుభవిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ఇబ్బందుల్లో ఉందన్నారు. చేవెళ్లకు కేంద్ర ప్రభుత్వ పథకాలు వచ్చేలా చూస్తాను..రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి పనులు చేయిస్తామని తెలిపారు. తాండూరులో పొల్యూషన్ తగ్గించే ప్రయత్నం చేస్తా..టమాటా రైతుల సమస్యలను పరిష్కారానికి ప్రయత్నం చేస్తాను. కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు దారిలో వెళుతుంది. అది వాళ్లకే నష్టం. పాడైన కాళేశ్వరం ప్రాజెక్టును మరమ్మతులు చేయించడం వృథా అన్నారు. 111 జీవో విషయంలో నా మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నానని తెలిపారు.



## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గోవంశ రక్షణ సమితి

**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం దేశీ గోవంశ రక్షణ సంవర్ధక సమితి ప్రతినిధులు కలిశారు. గోరక్ష చట్టాలు అమలు చేయాలని కోరారు. గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆక్రమణలో ఉన్న గోచర భూములను విముక్తి చేయాలని కోరారు.

## గుంటూరులో రౌడీషీటర్ హత్య

**గుంటూరు:** నగరంలోని ఉద్యోగనగర్‌లో బుధవారం రాత్రి రౌడీషీటర్ బాజీని గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేశారు. ఆయన గత కొంతకాలంలో క్రోసురులో నివాసం ఉంటున్నాడు. రెండు హత్య కేసులలో నింది తుడిగా కూడా ఉన్నాడు. మద్యం మత్తులో చెలరేగిన వివాదమే హత్యకు కారణమా అన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. హతుడి కుటుంబసభ్యులు నలుగురిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



## మోదీ ప్రమాణ స్వీకారానికి పొరుగు దేశాల అధినేతలు

**ఢిల్లీ:** తమ కూటమికి నాయకుడిగా ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఆయన మూడోసారి



బాధ్యతలు చేపట్టడం ఖాయ మైంది. ఈ నెల జూన్ 8న ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ప్రమా ణస్వీకార మహెూత్సవానికి పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ అధినేతలకు మన ప్రభుత్వం నుంచి ఆహ్వానం ఉండొచ్చని సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.

## నగరిలో రోజా ఓటమిపై వైసీపీ సంబరాలు

**తిరుపతి:** నగరిలో రోజాపై వైసీపీ అసమ్మతి వర్గం ఆగ్రహం తారా స్థాయికి చేరింది. ఓడిపోయినా వారి ఆగ్రహం చల్లారడం లేదు. గురువారం వైసీపీ అసమ్మతి నేతలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రోజాపై నగరి మున్సిపల్ మాజీ ఛైర్మన్ శాంతి తీవ్ర విమర్శలు చేశారు. రోజా ఓటమితో నగరి కి పట్టిన పదేళ్ల పీడ విరగడైంది. నగరి ప్రజలతో కలిసి ఆనందాన్ని పంచుకుం టున్నామని తెలిపారు. రోజా అడుగుపెట్టినప్పటి నుంచి వైసీపీకి శని పట్టిందని, టికెట్ ఇవ్వకపోయి ఉంటే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. కుటుంబ పాలనతో అక్రమాలకు పాల్పడిన రోజాను ప్రజలు చిత్తుగా ఓడిరచారని, ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హితవుపలికారు.

## లొంగిపోయేందుకు సిద్ధమైన కేతిరెడ్డి, అనుచరులు

**అనంతపురం:** తాడిపత్రి అల్లర్ల కేసులో నిందితుడిగా ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి లొంగిపోయేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఎస్పీకి సమాచారం ఇచ్చిన ఆయన తన 38 మంది అనుచరులతో లొంగిపోనున్నట్లు తెలిసింది. పోలింగ్ రోజు, తర్వాత జరిగిన అల్లర్లలో నిందితులుగా పెద్దారెడ్డి, ఆయన అను చరులపై కేసు నమోదైన విషయం తెలిసిందే.

## హైదరాబాద్, ఒంగోలులో ఈడీ దాడులు

**హైదరాబాద్:** బ్యాంకు నుంచి పెద్దఎత్తున డబ్బును దారి మళ్లించిన వ్యవహా రంలో హైదరాబాద్, ఒంగోలులో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. చదల వాడ ఇన్‌ఫ్రా టెక్ లిమిటెడ్ కంపెనీలో సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ స్టేట్ బ్యాంకు నుంచి రూ.166.93 కోట్ల నగదును ఆ కంపెనీ దారి మళ్లించి నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. దీంతో సోదాలు చేస్తున్నారు.



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || గురువారం 06, జూన్ 2024






## యూకేలో టీడీపీ సంబరాలు

**అమరావతి:** విజనరీ లీడర్ చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ఘన విజయంతో ఖండాంతరాల్లో ఉన్న టీడీపీ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుం టున్నారు. లండన్, బర్మింగ్‌హామ్, రెడిరగ్, కోవెంట్రీ, మాంచెస్టర్, హేమల్ హ్యాంప్ స్టెడ్, అబెర్డీన్, కార్డీఫ్ తదితర నగరాలలో జరిగిన కార్యక్రమాలలో కేక్ కట్ చేసి జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు.

















## చంద్రబాబును కలిసిన ఎంపీలు, ఎమ్మెల్యేలు

**అమరావతి:** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును ఉండవల్లిలోని నివాసంలో గురువారం పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎంపీ, ఎమ్మెల్యేలను చంద్రబాబు ఈ సందర్భంగా అభినందించారు. ఫలితాలు వెలువ డిన అనంతరం రెండో రోజూ కూడా నేతలు, కార్యకర్తల రాకతో చంద్రబాబు నాయుడు నివాసం దగ్గర సందడి వాతావరణం నెలకొంది.



















## టీటీడీ చైర్మన్ పదవిపై నాగబాబు స్పందన




**అమరావతి:** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్‌గా జనసేన నేత నాగబాబును నియమిస్తారని వార్తలు వస్తున్న నేపథ్యంలో తాజాగా ఈ ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఆ వార్తల్లో ఏ మాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. పార్టీ లేదా తన నుంచి అధికారిక ప్రకటన వస్తేనే నమ్మాలని ట్వీట్ చేశారు.

## మోదీపై కాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్

**దిల్లీ:** ప్రధాని మోదీపై కాంగ్రెస్ సెటైరికల్ ట్వీట్ పోస్ట్ చేసింది. ఎన్డీఏ ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారిన



టీడీపీ చీఫ్ చంద్రబాబు, జేడీయూ అధినేత నితీశ్ కుమార్ తమ డిమాండ్లతో మోదీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారనే అర్థం వచ్చేలా ఓ ఫొటోను పోస్ట్ చేసింది. అందులో మోదీకి మనశ్శాంతి లేకుండా ఇద్దరూ చేతులను లాగుతున్నట్లు ఉంది. కాగా ఈ ఎన్నికల్లో ఎన్డీఏకు 293, ఇండియాకు 234 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే.

## బీజేపీ కార్యాలయానికి విష్ణుకుమార్‌రాజు

**విజయవాడ:** విశాఖ నార్త్ బీజేపీ ఎమ్మెల్యే పెన్మత్స విష్ణుకుమార్‌రాజు గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చారు. పార్టీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీని కలిశారు. అనంతరం రాష్ట్ర నేతలు, మధుకర్ జీ శాలువాతో విష్ణుకుమార్‌రావును సన్మానించారు.




## టీడీపీకి ముస్లిం మైనారిటీల ఏకపక్ష మద్దతు

- జగన్ కంచు కోటలు బద్దలు కొట్టి బుద్ధి చెప్పాం
- రాష్ట్రంలో ముస్లింలపై అరాచకాలపై ఏనాడూ నోరు తెరవలేదు
- అందుకే ముస్లింలను ఏకతాటిపైకి తెచ్చి మూకుమ్మడిగా ఓడించాం
- ఏ కూటమితో ఉన్నా చంద్రబాబు లౌకికవాదాన్ని నమ్మాం
- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీ

**విజయవాడ :** ప్రజా వ్యతిరేక సునామీలో జగన్ ప్రభుత్వం కొట్టుకుపోయిందని, అందులో ముఖ్యంగా ముస్లింలంతా నా వెంట ఉన్నారని డబ్బా కొట్టుకునే జగన్ ను రాష్ట్ర వ్యాప్తంగా మరి ముఖ్యంగా రాయలసీమ ముస్లింలు ఏకపక్షంగా చంద్రబాబుపై నమ్మకంతో టీడీపీకే పట్టం కట్టారని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఫరూక్ షిబ్లీ తెలిపారు. చంద్రబాబు ముస్లింల వ్యతిరేకి అని దుష్ప్రచారం చేసినా ఏకపక్షంగా టీడీపీకి మద్దతు తెలిపారన్నారు. 2019 లో ముస్లిం మైనారిటీ ఓట్లను గంపగుత్తుగా వేయించుకుని గద్దెనెక్కిన తరువాత ముస్లింల సంక్షేమాన్ని విస్మరించి, రాష్ట్రంలో ముస్లిం సమాజంపై వైకాపా నాయ కుల వేధింపులు, అత్యాచారాలు, ప్రశ్నిస్తే హత్యలు చేయడం, వాటిపై ఏనాడూ జగన్ నోరెత్తిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. నంద్యాల అబ్దుల్ సలాం ఆత్మహత్య, హాజీరా అత్యాచారం, హత్య ఘటన, పలమనేరు మిస్బా ఉదంతం, డాక్టర్ సుధాకర్ ఉదంతం, అదేవిధంగా అనంతబాబు ఘటన, చాగల మర్రి అక్బర్




ఘటనలు జరిగితే ఖండిరచకపోగా ఏనాడూ నోరుకూడా మెదపలేద న్నారు. ముస్లింల ఓట్లతో గద్దెనెక్కి ముస్లింలను తీవ్ర మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి మైనారిటీల సత్తాను చాటాలనే లక్ష్యంతో రాష్ట్రంలోని ముస్లిం సంఘాలను ఏకతాటిపై తేవడంలో సఫలీకృతం అయ్యామన్నారు. తెలుగుదేశం పార్టీని, చంద్రబాబు నాయకత్వం పట్ల ముస్లిం సమాజం ఏ మేరకు నమ్మకం ఉంచిందో శాసనసభ్యులుగా అవకాశం ఇచ్చిన ముగ్గురు సీనియర్ నాయకులు ఎన్.ఎం.డి.ఫారూఖ్, షాజహాన్, మహమ్మద్ నసీర్ గెలుపే నిదర్శనమన్నారు. వైసీపీ ప్రకటించిన ఏడుగురు ముస్లిం అభ్యర్థులను తిరస్కరించారన్నారు. తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలిపిన జమియత్ ఉలమా ఏ హింద్, తంజీమే ముఫ్తీయాన్, అల్ ఇండియా ఇమామ్ కౌన్సిల్, ఉలేమా కౌన్సిల్, సౌత్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, అన్నీ ముస్లిం సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌలానా హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి జామాల్, మోయిన్, అక్రం, ఆల్ ఇండియా ఉలేమా కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు ముఫ్తీ మొహమ్మద్, విజయవాడ కమిటీ సభ్యులు బాబు, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అకృత్యాలకు చెంపపెట్టు ఎన్నికల ఫలితాలు

- అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ఓటేశారు
- అన్ని వర్గాలను మోసగించి ప్రశ్నిస్తే దాడులు చేశారు
- అందుకే రాజ్యాంగబద్ధంగా ఓటుహక్కుతో బుద్ధి చెప్పారు
- మైండ్ సెట్ మార్చుకోకుండా ప్రజలపైనే అనుమానాలా?
- బీజేపీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్

**విజయవాడ:** ఈ ఎన్నికల ఫలితాలు వైసీపీ అకృత్యాలకు చెంప పెట్టు లాంటివ ని బీజేపీ జాతీయ కార్యదర్శి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన గురువారం బీజేపీ రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పాలనతో ఏపీ వెనుకబడిపోయింది. పదేళ్లలో దేశవ్యాప్తంగా మోదీ ఆధ్వర్యంలో అభివృద్ధి చూసి ప్రజలందరూ కూటమికి మద్దతు తెలుపుతు న్నారని, ఒరిస్సా రాష్ట్రంలోనే సొంతంగా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తూనే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభు త్వం ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అవినీతి, అక్రమ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు కూటమికి మద్దతు తెలిపినట్లు చెప్పారు. తాడేపల్లికి పరిమితమైన వైసీపీ అధినేత జగన్ తన మైండ్ సెట్‌ను మార్చుకోకుండా ప్రజల మీద అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో నాసిరకమైన మద్యాన్ని యథేచ్ఛగా అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడారు. రైతులకు సాగునీరు అందించకుండా ఆత్మహత్యలకు కారణ మయ్యారు. గ్రామాల్లో మౌలిక సదు పాయాల కోసం ఉపాధి పథకం ఉంటే వాటి కోసం వైసీపీ నాయకులు కమీషన్ కోసం కక్కుర్తి పడ్డారు. ఇలా అన్ని వర్గాల వారిని మోసం చేసి




ప్రాంతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టి అరాచక పాలన సాగించారు. ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగి కేసులు పెట్టి అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారు. అందుకే రాజ్యాంగబద్ధంగా ఉన్న ఓటు హక్కుతో వైసీపీకి బుద్ధిచెప్పారు. ధర్మ వరంలో నన్ను గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాష్ట్ర అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలకు కూటమి శ్రీకారం చుడుతుం ది. కూటమి ఏర్పడటానికి పవన్‌కళ్యాణ్ ప్రధాన పాత్ర పోషించారు. వైసీపీ వ్యతిరేక ఓటును చీల్చకుండా పవన్‌కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం గొప్పది. అటు బీజేపీతో ఇటు టీడీపీతో సమన్వయం చేసుకుంటూ కూటమి ఏర్పడటానికి పవన్‌కళ్యాణ్ కీలకపాత్ర వహించారని కొనియాడారు. అనంతరం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీని వాస్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, తణుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ ముళ్ళపూ డి రేణుక, బీజేపీ అధికార ప్రతినిధి యామినీ శర్మ, ప్యానల్ లిస్ట్ పాటిబండ్ల రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరాం, పట్నాయక్ తదితరులు సన్మానించారు.



## గల్లా మాధవి, చదలవాడకు చంద్రబాబు అభినందన

**గుంటూరు:** పశ్చిమ నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిచిన గల్లా మాధవి ని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అభినందించారు. సీటు ప్రకటించిన ఆనతికాలంలోనే ప్రజల్లోకి వెళ్లి ఇంతటి భారీ ప్రజామద్దతును కూడగట్టుకున్న మాధవి పనితీరును చంద్రబాబు అభినందించారు. ప్రభుత్వం నుంచి తన సహాయ సహకారాలు ఉంటాయని, అభివృద్ధి సంక్షేమం ప్రజలకు



చేరువ చేసే విధంగా ముందుకు సాగాలని సూచించారు. గల్లా మాధవి గెలుపులో కీలక పాత్ర పోషించిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. అలాగే నరసరావుపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన చదలవాడ అరవిందబాబును చంద్రబాబు అభినందించారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి: నారా లోకేష్

**గుంటూరు:** పశ్చిమ నియోజక వర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం గల్లా మాధవి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.



ఈ సందర్భంగా నారా లోకేష్ భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజ లు మనకు భారీ బాధ్యతను అప్పగిం చారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచిం చారు. అనంతరం హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. టిక్కెట్ పొందిన తక్కువ సమయంలోనే మంత్రి విడదల రజినిని చిత్తుగా ఓడిరచిన శివంగి గల్లా మాధవి అని బాలకృష్ణ అభినందించారు.

9

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | గురువారం 06, జూన్ 2024



## మనమే గ్రేట్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్

# శర్వా పెర్ఫార్మెన్స్ ఎక్స్ ట్రార్డినరీ

ఛార్మింగ్ స్టార్ శర్వా తన ల్యాండ్‌మార్క్ 35వ మూవీ 'మనమే' తో హోల్సమ్ ఎంటర్ టైన్మెంట్ ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై రామ్‌సే స్టూడియోస్ ప్రొడక్షన్ లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. 'మనమే' జూన్ 7న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకలో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ శర్వాకు 'ఛార్మింగ్ స్టార్' టైటిల్ ఇచ్చారు. ఈ మేరకు రూపొందించిన స్పెషల్ వీడియోను ఈవెంట్ లో ప్రజెంట్ చేశారు. గ్రాండ్ గా జరిగిన ఈ వేడుకలో స్టార్ డైరెక్టర్స్ మారుతి, శివ నిర్వాణ, సాయి రాజేష్, కిషోర్ తిరుమల అతిధులుగా పాల్గొన్నారు.

సినిమాలను వదిలేయబోతోందా? ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తోంది. ఈ వార్తలు గనుక నిజమైతే ఆమె చివరి సినిమా ఇదే కాబోతోంది. మరి ఆ మూవీ ఏంటి అనే విషయంపై ఓ లుక్కేద్దాం పదండి. కంగనా రనౌత్ 'గ్యాంగ్‌స్టర్'తో తెరంగేట్రం చేసి ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలలో నటించింది. 15 ఏళ్ల కెరీర్‌లో కంగనా 40 సినిమాల్లో నటించింది. ఇప్పటి వరకు 4 జాతీయ అవార్డులు అందుకుంది.

అయితే ఎంపీ అయిన తర్వాత కూడా కంగనా మరికొందరు తారల మాదిరిగా బాలీవుడ్‌లో యాక్టివ్‌గా ఉంటుందా లేక ఫుల్‌టైమ్ పొలిటీషియన్‌గా మారుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. స్మృతి ఇరానీ కెరీర్ ను కంగనా రనౌత్ నాశనం చేసిందా? అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో నటి కంగనా రనౌత్ మాట్లాడుతూ 'నేను ఒక సమయంలో ఒక పని మాత్రమే చేయాలనుకుంటున్నాను' అంటూ ఎన్నికల్లో గెలిచిన తర్వాత సినిమాల నుంచి తప్పుకుంటానని ప్రకటించి షాక్ ఇచ్చింది. అందుకే కంగనా బాలీవుడ్‌ని వీడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. నిజంగానే కంగనా రనౌత్ బాలీవుడ్ నుండి తప్పుకోవాలని నిర్ణయించుకుంటే ఇందిరా గాంధీ బయోపిక్ 'ఎమర్జెన్సీ' కంగనాకు చివరి చిత్రం అవుతుంది.

# "సత్యభామ"లో కొత్త కాజల్‌ను చూస్తారు

**- శశికిరణ్ తిక్క**

'గూఢచారి', 'మేజర్' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు శశికిరణ్ తిక్క. ఆయన ప్రెజెంటర్, స్క్రీన్ ప్లే రైటర్ గా వర్క్ చేసిన మూవీ "సత్యభామ". 'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా అవురమ్ ఆర్ట్స్ బ్యానర్ ఈ చిత్రాన్ని నిర్మించింది. శ్రీనివాసరావు తక్కలపల్లి, బాబీ తిక్క ప్రొడ్యూసర్స్ గా వ్యవహరించారు. "సత్యభామ" సినిమాకు సుమన్ చిక్కాల దర్శకత్వం వహించారు. రేపు ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న నేపథ్యంలో మూవీ హైలైట్స్ తెలిపారు చిత్ర సమర్పకులు, స్క్రీన్ ప్లే రైటర్ శశికిరణ్ తిక్క. నిన్న "సత్యభామ" సినిమా ప్రీమియర్స్ వేశాం. చూసిన వాళ్ల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. యూకేలో ఉండే మా మిత్రులు రమేశ్, ప్రశాంత్ చెప్పిన కథతో ఈ సినిమా జర్నీ మొదలైంది. ఆ పాయింట్ నచ్చి నేను, దర్శకుడు సుమన్ డెవలప్ చేశాం. అప్పుడు మేజర్ సినిమా జరుగుతోంది. అది పూర్తయ్యాక సెట్స్ మీదకు తీసుకెళ్లాలని అనుకున్నాం. కాజల్ గారికి "సత్యభామ" కథ చెప్తే ఆమెకు వెంటనే నచ్చింది. అలా ప్రాజెక్ట్ బిగిన్ అయ్యింది.

నాకు దర్శకుడిగా చేయాల్సిన ప్రాజెక్ట్స్ ఉన్నాయి. నా స్క్రిప్ట్స్ ప్రిపేర్ చేసుకుంటున్నాను. అందుకే "సత్యభామ" సినిమాకు దర్శకత్వం వహించలేదు. పైగా మా అవురమ్ ఆర్ట్స్ పై మరిన్ని మూవీస్ చేయాలనుకుంటున్నాం. కాను ప్రొడ్యూసర్ గా అనుభవం కావాలి. డైరెక్షన్ ప్రొడక్షన్ తో పాటు ఎడిటింగ్ కూడా చేయాలని ఉంది. మూవీ ప్రెజెంటర్ గా సినిమా మేకింగ్ లో మరో కోణాన్ని చూశాను. దర్శకుడిగా నేను ప్రొడక్షన్ కాస్ట్ ను చెప్పినంతలో చేస్తాననే పేరుంది. ఇప్పుడు "సత్యభామ" నిర్మాత అనుభవాలు ఎలా ఉంటాయో తెలిసింది. ఓవరాల్ గా ప్రొడక్షన్ సైడ్ చాలా విషయాలు నేర్చుకున్నాను. సినిమా మేకింగ్ ను వైడ్ యాంగిల్ నుంచి తెలుసుకున్నా. దర్శకత్వం అమ్మలాంటి పని అయితే నిర్మాతగా ఉండటం నాన్న లాంటి బాధ్యత. కాజల్ గారు వెరీ యాక్టివ్. ఆమె అలసిపోయి ఉండటం ఎప్పుడూ చూడలేదు.



షూటింగ్ టైమ్ లో ఆమె ఎనర్జీ మా అందరికీ ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చేది. ఈ సినిమాలో కాజల్ గారు చేసిన యాక్షన్ సీక్వెన్సులు చాలా స్పెషల్. అవి ప్రేక్షకులను అలరిస్తాయి. ముఖ్యంగా ఎమోషన్ ఈ మూవీలో ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది. ఎన్నో పోలీస్ స్టోరీస్ వచ్చినా ఎమోషనల్ గా "సత్యభామ" స్పెషల్ గా ఉంటుంది. ఈ రోజు ఆడియెన్స్ కు తగినట్లు ఫ్రెష్ స్టోరీ టెల్లింగ్ తో ఉండబోతోంది.

# వాల్ పెయింటింగ్స్‌తో డిఫరెంట్‌గా 'అరి'

ఆర్ వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేషు మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. "పేపర్ బాయ్" చిత్రంతో ప్రతిభావంతమైన దర్శకుడుగా పేరు తెచ్చుకున్న జయశంకర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. 'అరి' సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'అరి' సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. 'అరి' మూవీలో ఓ




ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానుంది. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో డిఫరెంట్ గా మూవీ ప్రమోషన్స్ బిగిన్ చేసింది 'అరి' మూవీ టీమ్. వాల్ పెయింటింగ్స్ తో లోకల్ ఆడియెన్స్ కు బాగా మూవీ రీచ్ అయ్యేలా ప్రచారం ప్రారంభించారు.



# "భజే వాయు వేగం"
## మా అందరి నమ్మకాన్ని నిలబెట్టింది


**- థ్యాంక్స్ మీట్‌లో హీరో కార్తికేయ**

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషించారు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. రీసెంట్ గా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చిన "భజే వాయు వేగం" సినిమా అన్ని చోట్ల నుంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్ లో థ్యాంక్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ - "భజే వాయు వేగం" సినిమా నాకు హీరోగా ఎంతో సంతృప్తినిచ్చింది. ఎలాంటి సినిమా చేయాలి అని అర్థం కాని టైమ్ లో డైరెక్టర్ ప్రశాంత్ నాకు దారి చూపించడం తో పాటు విజయం అనే టార్చిలైట్ ఇచ్చాడు. ఏడాది టైమ్ లో రెండో సక్సెస్ అందుకున్నా. బెదురులంక తర్వాత "భజే వాయు వేగం" విజయాన్ని ఇచ్చింది. గతంలో నా గురించి రాసేప్పుడు మరో అపజయం అందుకున్నాడు అని రాసేవారు. ఇప్పుడు అనదర్ హిట్ అని రాస్తున్నారు. అవి చూస్తుంటే హ్యాపీగా ఉంది. "భజే వాయు వేగం" రిలీజ్ అయ్యాక మా డైరెక్టర్ ప్రశాంత్ కలెక్షన్స్, షోస్ పెరగడం గురించి మాట్లాడుతుంటే నేను రిలాక్స్ అవుతూ ఉండేవాడిని. అవేమీ నేను పట్టించుకోలేదు. ఒక మంచి మూవీ చేశాం అనే సంతృప్తి నాకు మిగతా అన్నింటికన్నా హ్యాపీనెస్ ఇచ్చింది. ఒక మంచి సినిమా అవుతుందని మేము "భజే వాయు వేగం" మీద పెట్టుకున్న నమ్మకాన్ని ప్రేక్షకులు నిజం చేశారు. ఇకపై నేను చేసే సినిమాలు మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా జాగ్రత్తలు తీసుకుంటా. ఆర్‌ఎక్స్ 100 తర్వాత మళ్లీ మరో మంచి సినిమా చేశావంటూ నా ఫ్రెండ్స్, ఫ్యామిలీ చెబుతున్నారు. "భజే వాయు వేగం" సినిమా ఒప్పుకున్నప్పటి నుంచి ప్రతి స్టేజ్ లో మూవీ బెటర్ అవుతూ, మా నమ్మకం పెరుగుతూ వచ్చింది. అది ఇవాళ థియేటర్స్ లో ఆదరణ రూపంలో కనిపిస్తోంది. నాతో కలిసి నటించిన ఐశ్వర్య, రాహుల్, డైరెక్టర్ ప్రశాంత్, యూవీ బ్యానర్, మా మూవీ టీమ్ మెంబర్స్ అందరికీ థ్యాంక్స్. అన్నారు.

# 'రక్షణ' ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా రియలిస్టిక్ అప్రోచ్‌తో తీశాను..

**- దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్**

హరిప్రియ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రణదీప్ ఠాకోర్ దర్శకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం 'రక్షణ'. పాయల్ రాజ్‌పుత్ మెయిన్ లీడ్‌గా నటించిన ఈ చిత్రం జూన్ 7న విడుదల కాబోతోంది. ఇప్పటికే రక్షణ టీజర్, ట్రైలర్‌లు ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ విశేషాలను పంచుకునేందు దర్శక నిర్మాత ప్రణదీప్ ఠాకోర్ మీడియా ముందుకు వచ్చారు. ఆయన చెప్పిన చిత్ర విశేషాలివే..'రక్షణ' సినిమా మొత్తం ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఉంటుంది. బాధితుల కోసం పోరాడే పాత్ర, వారిని రక్షించే కారెక్టర్ కాబట్టి.. సినిమాకు రక్షణ అనే టైటిల్ పెట్టాం. దాని కంటే ముందు రక్షక్ అని తెలంగాణ పోలీసుల వాహనాల పేర్లను కూడా అనుకున్నాం. చివరకు రక్షణ టైటిల్‌ను ఫిక్స్ చేశాం. పూర్తిగా రియలిస్టిక్ అప్రోచ్‌లో సినిమా ఉంటుంది. కథ రాస్తున్నప్పుడు ఎవ్వరినీ దృష్టిలో పెట్టుకోలేదు. అలా ఓ కారెక్టర్‌ను అనుకుని కథను రాసుకుంటూ వచ్చాను. పోలీస్ పాత్రకు తగ్గ ఫిజిక్ ఉండాలని అనుకున్నాను. ఆ టైంలో ఆర్‌ఎక్స్ 100 వచ్చింది. ఆమెకు ఈ పాత్ర బాగుంటుందని అనుకున్నాం. అప్రోచ్ అయ్యాం. ఆమెకు కథ బాగా నచ్చింది. అలా సినిమా స్టార్ట్ అయింది. ఈ సినిమా షూటింగ్ మొత్తంగా 57 రోజులు జరిగింది. అందులో పాయల్ గారిది 47 రోజుల పాటు షూట్ జరిగింది. అగ్రిమెంట్ ప్రకారం ఆమె ప్రమోషన్స్‌కి రావాలి. ప్రమోషన్స్‌కి వచ్చాక బ్యాలెన్స్ అమౌంట్ ఆరు లక్షలు ఇస్తామని చెప్పాను. మంగళవారం తరువాత ఈ మూవీని ప్రమోట్ చేయాల్సింది. కానీ వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. ఈ సినిమాకు ఆమె మాత్రమే ముఖ్యం. నేను ఓ కొత్త దర్శక నిర్మాతని. నన్ను ఎవ్వరూ చూడరు. నా మాటలు ఎవ్వరూ వినరు. కాబట్టి ఆమె రావాల్సిందే అని ప్రొడ్యూసర్ కౌన్సిల్‌లో ఫిర్యాదు చేశాను. 20 లక్షలు ఇస్తే వర్చువల్‌గా ప్రమోట్ చేస్తారని ఆమె మేనేజర్



సౌరభ్ ధింగ్రా చెప్పారు. పాయల్ తన పాత్రలో అద్భుతంగా నటించారు. ఈ వివాదం పక్కన పెడితే.. ఆమె ప్రమోషన్స్‌కి రాకపోయినా ఆమెకు ఇవ్వాల్సిన బ్యాలెన్స్ అమౌంట్ ఇచ్చేస్తాను. నాకు నా కథ, నా సినిమా మీద నమ్మకం ఉంది. నాకు మంచి డిస్ట్రిబ్యూటర్లు దొరికారు. సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నాను. పాయల్ రాజ్‌పుత్‌కు ఉన్న ఇమేజ్ వేరు.. చేస్తున్న సినిమా వేరు.. అని చాలా మంది అన్నారు. కానీ కొత్త కొత్త పాత్రలు చేసినప్పుడే హీరో హీరోయిన్లను జనాలు ఆధరిస్తుంటారు. అందుకే పాయల్ ఈ పాత్రకు బాగుంటుందని అనుకున్నాను. ఆమె అద్భుతంగా నటించారు.

# గుడ్డు కావాలా నాయనా?

తెలుగు ప్రేక్షకులకు చిలసౌ సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ రుహానీ శర్మ. ఈ అమ్మడు తమిళ చిత్రం తో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమా కంటే కూడా చిలసౌ వల్ల ఎక్కువ గుర్తింపును మరియు స్టార్ డమ్ ను దక్కించుకోవడంతో టాలీవుడ్ లో పలు ఆఫర్లు సొంతం చేసుకుంది. 'హిట్' మూవీలో ఈ అమ్మడు పోషించిన పాత్రకు మంచి గుర్తింపు దక్కింది. అంతే కాకుండా ఆ తర్వాత నటించిన కొన్ని సినిమాలు కూడా ఈ అమ్మడికి మంచి ఇమేజ్ ను తెచ్చి పెట్టాయి. అయితే కమర్షియల్ హిట్స్ పడక పోవడంతో స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు సొంతం చేసుకోలేక పోతుంది. తాజాగా ఈ అమ్మడు బ్లాక్ ఔట్ అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా లో రుహానీ శర్మ ను గ్లామర్ పాత్రలో చూడబోతున్నట్లుగా ఫస్ట్ లుక్ చూస్తే అర్థం అవుతుంది. క్లీ వేజ్ షో తో గుడ్డు కావాలా నాయనా అన్నట్లుగా ఫోజ్ ఇచ్చిన రుహానీ శర్మ యొక్క ఫోటోలు వైరల్ అవుతున్నాయి.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144